పెయిర్ నోట్ రాయలేదని విద్యార్థిని చిత్తకబాదిన టీచర్



మహమ్మాదాబాద్:రామంతపూర్ ప్రైవేట్ పాఠశాలలో ఓటీచర్ విద్యార్థిని కొట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందిన సంఘటన మరువకముందే మండలంలో మరో విద్యార్థిని తీవ్రంగా చితకబాది బయటికి గెంటేసిన సంఘటన నంచర్ల ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది విద్యార్థి ఏడ్చుకుంటూ పాఠశాల బయటకి వస్తుండగా గమనించిన స్థానికులు ఏమైందని విద్యార్థిని ప్రశ్నించారు.బలరాం అనే టీచర్ కొట్టాడని ఫెయిర్ నోట్స్ తీసుకురమ్మని కొట్టి బయటికి పంపించాడని తెలిపారు. పాఠశాల నుండి మా ఊరు దూరం అవుతుంది ఊరికి ఎలా వెళ్లాలో తెలియడం లేదు అని ఏడుస్తూ సమాధానం చెప్పాడు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డిని కలిసి విద్యార్థిని కొట్టిన విషయం అడిగి తెలుసుకున్నారు.విద్యార్థిని కొట్టిన టీచర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి వివరణ అడగ: విద్యార్థిని కొట్టడం పొరపాటు జరిగింది. విద్యార్థిని పాఠశాల నుంచి బయటికి పంపించడం తప్పు, జిల్లా అధికారులు ఆదేశాల మేరకు చర్య తీసుకుంటాం.

1

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని నాన్ చెరువు తండా గ్రామ పంచాయతీలోని ఫెంలీ తాండకి చెందిన కేతావత్ మాణి(70) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. కేతావత్ మాణి(అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరి రవి నాయక్, రాజాపూర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, డిప్యూటీ సర్పంచ్ మహేందర్ నాయక్, ఎంపీటీసీ వెంకట్ నాయక్, తిరుపతి నాయక్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆట మొదలైంది

- జోరు మీదున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ నుంచి ముగ్గురు ఎమ్మెల్సీలు అవుట్
- ఇతర పార్టీల్లోకి చూస్తున్న కొందరు నాయకులు
- ఖాళీ అవుతున్న బీఆర్ఎస్
- డీలాబడిన బీజేపీ
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో రాజకీయ వేడి



రాజకీయ పార్టీల అగ్ర నాయకుల పర్యటనలు.. వారి ఉపన్యాసాలు, ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవాలతో ఎన్నికల ఆట మొదలైంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రుల సుడిగాలి పర్యటనలు.. చివరకు ప్రధాని మోడీ సభలో జిల్లాలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. కరువు, వలసలకు నిలయంగా ఉన్న పాలమూరుపై అగ్ర నాయకులు దృష్టి పెట్టారు. 14 నియోజకవర్గాలపై పట్టు సాధించాలన్న లక్ష్యంతో అన్ని రాజకీయ పార్టీలు కసరత్తు మొదలుపెట్టాయి. ఎమ్మెల్సీలు దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, చల్లా వెంకటరామిరెడ్డి పార్టీ మారడంతో బీఆర్ఎస్‌కు పెద్ద షాక్ తగిలింది. మరికొందరు నేతలు కూడా ఇతర పార్టీల్లోకి తొంగి చూస్తున్నారు.

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

త్వరలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న తరుణంలో రాజకీయాల్లో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒక వైపు అగ్ర నాయకుల పర్యటనలు, హామీలతో హోరెత్తిస్తున్నారు. మరోవైపు అవకాశం రాలేదని అలక బూనిన ముఖ్య నేతలు ఇతర పార్టీల్లోకి జారుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమకాలం నుంచి ప్రత్యేక రాష్ట్రం కోసం పనిచేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీసింగ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. వీరు పార్టీ మారకుండా ఇద్దరినీ పిలిసి ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో రాజీ ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. ఇప్పటికే కాంగ్రెస్ నుంచి టికెట్ ఇవ్వడానికి అధిష్టానం ఓకే అయినట్టు తెలుస్తోంది. కల్వకుర్తి టికెట్ తనకే వస్తుందని కాశిరెడ్డి నారాయణరెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి సైతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే అవమానాలకు గురి చేస్తున్నారని గౌరవం లేని చోట ఉండటం కన్నా కాంగ్రెస్‌లోకి వెళ్లడమే మంచిదని భావించి తన కుమారుడు రాజేష్ రెడ్డిని ఆ పార్టీలో చేర్పించారు. నాగర్‌కర్నూల్ టికెట్ తనకే వస్తుందన్న భరోసాతో ఆయన ఉన్నారు. మరో ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి సైతం బీఆర్ఎస్‌ను వీడారు. ఉమ్మడి జిల్లాలో రాజకీయ మార్పుల వల్ల అధికార పార్టీకి నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయి.

బీఆర్ఎస్‌కు ప్రతికూల వాతావరణం

ఈసారి అధికార బీఆర్ఎస్ పార్టీకి ప్రతికూల వాతావరణం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యేలపై అసంతృప్తిగా ఉన్నవారు కాంగ్రెస్‌లోకి వెళ్లిపోతున్నారు. వనపర్తిలో మెగా రెడ్డి, గద్వాలలో సరిత, తిరుపతయ్య కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు బీజేపీ పట్ల ప్రజల్లో ఆదరణ లేదు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజకీయంగా మార్పు వచ్చింది. వనపర్తిలో చెన్న రాములు ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని బీఎస్పీలో చేరారు. నాగర్‌కర్నూల్‌లో ప్రముఖ నాయకులు కొత్తపల్లి కుమార్, కొమ్ము శ్రీనివాస్ యాదవ్ బీఎస్పీలో పని చేస్తున్నారు.

డీటీఎఫ్ విద్యా వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలను విజయవంతం చేయండి

- ఆహ్వాన సంఘ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అక్టోబర్ 15 16 17 తేదీలలో మహబూబ్ నగర్ పట్టణంలో జరుగుతున్న డీటీఎఫ్ రాష్ట్ర రజితోత్సవ మహా సభల ను విజయవంతం చేయాలని ఆవాన సంఘం కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం పోస్టర్ కరపత్రం టీటీడీ కళ్యాణమండపం దగ్గర 30 గంటల సత్యాగ్రహ దీక్ష శిబిరం ముందు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్ డిటిఎఫ్ కార్యకర్తల సమక్షంలో విడుదల చేశారు. సభలను ఉద్దేశించి హరగోపాల్ మాట్లాడుతూ డిటిఎఫ్ సంస్థ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచిపోయేటటువంటి కృషి అని వారు అన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానం కావాలని, ఒక ప్రజాస్వామిక డిమాండ్ ని చర్చలో సజీవంగా నిలిపిన సంస్థ డిటిఎఫ్ అన్నారు. గత 2,3 దశాబ్దాలుగా వారు కామన్ స్కూల్ ని డిమాండ్ చేస్తూ వస్తున్నారని తెలిపారు. నిజాయితీగా ,నిబద్ధతతో తమ పని నిర్వహిస్తూ సామాజిక బాధ్యతలను గుర్తించి సామాజిక సమస్యలపై స్పందిస్తున్నారు. ప్రజల వైపు నిలబడినటువంటి సంస్థ యొక్క మహాసభలు. కనుక ఈ మహాసభలు సభ్యులు మరియు ఉపాధ్యాయ లోకమంతా స్పందించి సభలను విజయవంతం చేయాలని సభలకు తమ మద్దతు పలకాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే ఈ మహాసభలలో జరగబోయే చర్చ ఏదైతే ఉందో దేశంలో అత్యధికమైన తమ రంగంలో అనుభవం ఉన్న వాళ్లను గౌరవించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి 20శాతం ప్రకటించాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు మధ్యంతర భృతి 20 శాతం ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ డిమాండ్ చేశారు.. మంగళవారం మహబూబ్నగర్ రూరల్ మండలంలోని మణికొండ హైస్కూల్లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కేవలం 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించడం అత్యంత దారుణమని, కనీసం 20 శాతం ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న డిఏలు ప్రకటించాలని, ప్రమోషన్లతో కూడిన బదిలీలనే చేపట్టాలని వారు కోరారు. జిల్లాలో పాలు పాఠశాలలో ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ నిర్ణయం పట్ల నల్ల బ్యాడ్జీలతో తీవ్ర నిరసన వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ మణికొండ ప్రధానోపాధ్యాయులు రెహమాన్,టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకటేష్ కె రవికుమార్ పిఆర్టియు నాయకులు మధు, శ్యాంబాబు, శేఖర్, ఉపాధ్యాయులు రాధా, అరుణ,గాయత్రి, కవిత, సవిత, అరుణ్ కుమార్, విజయభాస్కర్ రెడ్డి, జగదీష్, మచ్చేందర్ పాల్గొన్నారు.

నారాయణపేట డిఎస్పీని సస్పెండ్ చేయాలి : సీఐటీయూ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం వినతి పత్రాలు ఇవ్వడానికి వెళ్లిన సిఐటియు నాయకులపై అరెస్టులు దాడులను సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, రాష్ట్ర నాయకులు కే గోపాల్ సంయుక్త ప్రకటనలు తీవ్రంగా ఖండించారు. జడ్చర్ల లో ఎమ్మెల్యేలకు వినతి పత్రం వెళుతున్న సిఐటియు జిల్లా నాయకులైన దీప్లా నాయక్ ,సత్తయ్య కృష్ణయ్యలను జడ్చర్ల పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగ ఖండించారు. ఆదివారం నారాయణ పేటలో అంగన్వాడీ కార్మికులు చేస్తున్న పోరాటంలో మద్దతుగా వెళ్లిన సిఐటియు జిల్లా కార్యదర్శి బాలరాంపై అకారణంగా డి.ఎస్.పి సత్యనారాయణ లాటిచార్జ్ చేసి తీవ్రంగా కొట్టడం అమానుషమని, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీల అంగన్వాడి ఉద్యమాన్ని అంచి వెయ్యడంలో భాగమన్నారు. లాటి చార్జికి కారణమైన డిఎస్పిని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అభ్యుద యవాదులు ప్రజా పోరాటాలకు మద్దతుగా నిలిచి పోలీసుల వైఖరిని టిఆర్ఎస్ ప్రభుత్వం నిరలక్ష వైఖరిని తీవ్రంగా ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు.

104 ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

మహబూబ్ నగర్ : వైద్యరంగంలోని 104 ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ వర్ధన్ రాజు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ 104 కాంట్రాక్టు ఉద్యోగులు టిటిడి కళ్యాణమండపం దగ్గర రిలే నిరాహార ప్రారంభించారు. రిలే దీక్షలు ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రాజు ప్రారంభించ ప్రసంగిస్తూ 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. 104 ఉద్యోగులకు వేతనాలు చెల్లించుటలో ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వమే ట్రెజరిల ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులకు వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, హెల్త్ కార్డులు, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని వారు కోరారు. 35 క్యాజువల్ లీవులు , ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు అమలుపరచాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లను కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించాలని, 6 నెలల బకాయి జీతాలు చెల్లించాలని, 104 డ్రైవర్లకు హెవీ వెహికల్ డ్రైవర్లతో సమానంగా జీతాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్ర, యాదగిరి ,రమాదేవి, ఇస్మాయిల్ నిర్మల ఖలీల్ ,వినోద్ ,శేఖర్, వెంకటేష్ రెడ్డి తదితరులు రిలే దీక్షలో పాల్గొన్నారు.

ఈనెల 5వపలు అభివృద్ధి కార్యక్రమాలు

నవతెలంగాణ బాలానగర్.



మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని మోతీ ఖానాపూర్. సూరారం .ఉడిత్యాల పలు అభివృద్ధి కార్యక్రమాలు జడ్చర్ల శాసనసభ్యులు ప్రారంభించనున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈనెల 5వ తేదీన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల. సూరారం కాశివ్యవంతెన ప్రారంభించనున్నట్లు సర్పంచ్ మల్లేష్ యాదవ్ తెలిపారు. మూడు కోట్ల రూపాయల విలువ చేసి కాజ్వే నిర్మించడంతో వంతెన దాదాపు 25 గ్రామాలకు సౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారు. రెండు కోట్ల విలువ చేసే సూరారం నుండి గుడిత్యాల వరకు డిటి రోడ్డు పనులను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం స్మశాన వాటిక ప్రారంభిస్తారు సిసి రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

ప్రతి వ్యక్తికి ఆరోగ్యవంతంగా జీవించాలన్నదే తమ దేయం : మంత్రి



నవతెలంగాణ హన్వాడ

హన్వాడ మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి కేసీఆర్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మంగళవారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక మంది క్రీడాకారులను ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఎలా చేయడమే తమ దేవమని అన్నారు క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించడమే కాకుండా ప్రతి వ్యక్తికి ఆరోగ్య వంతంగా జీవించాలని తమ లక్ష్యమని అన్నారు మూడున్నర సంవత్సరాల క్రితం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఆలోచన తోడ్పాటుతో రాష్ట్రంలో మొదటి విడతగా 18,000 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని అన్నారు దేశంలోనే మొట్టమొదటిసారిగా అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కాపులను కొనసాగిస్తామని అన్నారు ఒకప్పుడు పాలమూరు జిల్లా కరువు కాటకాలతో వలసలతో అల్లాడిపోతుందని అన్నారు 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు నుండి ఎంపీగా గెలిచి ఇక్కడ పరిస్థితులు కల్లారా చూసారని అన్నారు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి మాట్లాడుతూ నా సర్వీసులో ఎన్నో ప్రదేశాల్లో పని చేశానని అన్నారు కానీ నేడు పాలమూరు జిల్లాలో ఎక్కడ చూసినా పచ్చని చెట్లు పంటలతో కనబడుతుందని అన్నారు గతంలో వలసల జిల్లాగా పేరున్న పాలమూరును నేడు పాలమూరు అభివృద్ధిని చూస్తే ఆశ్చర్యం ఇస్తుందని అన్నారు పదేళ్లలో ఇంత అభివృద్ధి జరగడం రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దక్కుతుందని అన్నారు

జిల్లా కలెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలతో మొదటి విడతగా రాష్ట్రంలో 18 వేల గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని అన్నారు ఈ క్రీడా ప్రాంగణాలలో విద్యార్థులు యువకులు మంచి ఆటలు నేర్చుకొని వారు జిల్లా రాష్ట్ర దేశ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో గుర్తింపు తీసుకురావాలని అన్నారు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత పాలకులు చేసిన అభివృద్ధిని పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూస్తే మనకు కనిపిస్తుందని అన్నారు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఈ జిల్లా వాసిగా మనకు దొరకడం అదృష్టమన్నారు నిత్యం ప్రజల్లో ఉండి అభివృద్ధి తన ధ్యాసగా నిరంతరం పనిచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అతి దగ్గరగా ఉండి ఎన్నో సంక్షేమ పథకాలను పాలమూరులో ప్రవేశపెట్టడం గొప్ప విషయం అని అన్నారు రాష్ట్ర స్థాయి కేసీఆర్ క్రీడా సామాగ్రిని హన్వాడ మండలం లో పంపిణీ చేయడం అదృష్టంగా భావించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సర్వీసుల పర్యాటక ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ఆర్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ లక్ష్మి రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి మహబూబ్నగర్ ఎంపీపీ సుధా శ్రీ జెడ్పిటిసి వెంకటేశ్వరమ్మ వైస్ ఎంపీపీ అనిత జిల్లా క్రీడల అధికారి శ్రీనివాసులు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తహసీల్దార్ కిష్ట నాయక్ మండల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

కుల వృత్తులకు పూర్వవైభం తెచ్చింది కేసీఆర్ : మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం శ్రీనివాస కాలనీలో 3 కోట్లతో నిర్మిస్తున్న ముదిరాజ్ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గార్డెన్స్ లో జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కులవృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కులవృత్తులపై ఎన్నో ఆంక్షలు ఉండేవని,. వృత్తుల ను నిర్లక్ష్యం చేశారని. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముదిరాజులు సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా ముదిరాజుల మహాసభ అధ్యక్షుడు, కౌన్సిలర్ కిషోర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణ, చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, వైస్ చైర్మన్ తాటి గణేష్ ముదిరాజ్, పరమేష్, శేషు కుమార్, తీగల ఆంజనేయులు, బాల్ రాజ్ ముదిరాజ్, కృష్ణ మోహన్, పటేల్ ప్రవీణ్, రచయిత బెక్కం జనార్ధన్, రుషి వెంకటయ్య, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల సారథి కేవీపీఎస్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



దళితుల సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సామాజిక సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ తెలిపారు . కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళ వారం మహబూబ్ నగర్ లోని వన్ టౌన్ ఏరియా లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను విష్ణు ఆవిష్కరించి అనంతరం ప్రసంగించారు.ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పడిన తమ సంఘం దళితుల సమస్యలపై పోరాటాలు చేయడంలో సారథిగా నిలిచిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అనుకూల , వ్యతిరేక ఉద్యమాలతో దళితుల్లో వచ్చిన అనైక్యతను తగ్గించి వారి సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ చైతన్యం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ రంగం రోజు రోజుకు కుదించబడి రిజర్వేషన్లు ప్రశ్నార్థకం అవుతున్నాయని అన్నారు. ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురు మూర్తి , కేవీపీఎస్ పట్టణ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ నాయకులు జహంగీర్ , కేశవులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల ఇంటిని ముందు ఆశాల అందోళనలు



నవతెలంగాణ- జడ్చర్ల

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అధికారుల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేస్తు నేడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటిని ముట్టడించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలతో కూడిన కూడిన వినతి పత్రం ను ముడ డైరెక్టర్ శ్రీకాంత్ కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు శివ లీల, నర్సమ్మ, జయలక్ష్మి, సుగుణ, శ్రీదేవి, లలిత సాజిదా మయూరి, సునీత ,ప్రభావతి, ప్రేమలత, షబానా బేగం, జ్యోత్స్న, ప్రమీల, పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు తమ చేస్తున్న పనికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజులుగా మండల కార్యాలయాల ముందు నిలవధిక ధర్నా నిర్వహించారు.అందులో భాగంగానే నేడు మహబూబ్నగర్ పట్టణంలో రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ను కలిసి తమ సమస్యల గురించి వివరించారు. పనికి పారితోషికం కాదు కనీస వేతనం అమలు చేయాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో లక్ష్మి పుష్ప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కోశాధికారి చంద్రకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం టౌన్ కేంద్రంలో ఆశ వర్కర్ల సమ్మె 9వ రోజు సమ్మెలో భాగంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్ టౌన్, అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ భాగ్య పద్మ ఆశ వర్కర్స్ నాయకురాలు సునీత, లక్ష్మి ,సౌజన్య ,చంద్రలేఖ, నాగలక్ష్మి ,మల్లేశ్వరి పాల్గొన్నారు.

అజయ్ కుమార్ మిశ్రా ను కేంద్ర మంత్రివర్గం నుండి భర్త రఫ్ చెయాలి

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఐదుగురి ప్రాణాలు పొట్టన పెట్టుకున్న ఆశిష్ మిత్ర ను కఠినంగా శిక్షించి, ఈ ఘటనకు కారణమైన కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే ఎం) డిమాండ్ చేశారు.మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ని కొత్త బస్టాండ్ దగ్గర అక్టోబర్ 3 బ్లాక్ డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్ సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ ఐఫ్ టి యు జిల్లా కార్యదర్శి సంబశివ ,సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా అల్వాల్ రెడ్డి సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య సీఐటీయూ నాయకులు విజయవర్ధన్ రాజు ఇఫ్టు నాయకులు వెంకటేష్ నాయకులు ప్రశాంత్ అలివేల యాదయ్య భారత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ -జడ్చర్ల

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల వెంకటేష్,, జడ్చర్ల మున్సిపల్ కార్మికులు తెలంగాణ వచ్చిన తర్వాత పర్మనెంట్ చేస్తానన్న ముఖ్య మంత్రి మాట తప్పారని అందుకే మంగళవారం మున్సిపల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికులు అందరూ హైదరాబాద్ కు ధర్నాకు బయలుదేరినాము, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పర్మినెంట్ చేస్తారని మాట తప్పిన ముఖ్యమంత్రి 9 సంవత్సరాల నుండి అధికారంలోఉండి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తా నని మాట విస్మరించారని అన్నారు, పట్టణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కృష్ణ, కోశాధికారి,విజయ్. ఉపాధ్యక్షుడు,కేశవులు, కరోనా కష్టకాలంలో మున్సిపల్ కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి శానిటైజేషన్ చేసి, రాజకీయ నాయకులు ఎవరు బయటికి రాకుండా మున్సిపల్ కార్మికులుగా మేము ప్రజలకు సేవ చేసామని, గుర్తు చేశారు, చాలీచాలని వేతనాలు ఇస్తున్న ప్రభుత్వము, మమ్మల్ని పర్మినెంట్ చేస్తారని ఎంతో ఆశతో ఉన్నామని, కానీ మాకు చాలీచాలని వేతనాలు ఇస్తూ మమ్మల్ని బానిసలుగా పని చేయించుకుంటున్నారు అని అన్నారు మాకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మా కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, దహన సంస్కారాలు కార్మికునికి 30 వేల రూపాయలు ఇవ్వాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మున్సిపల్ కార్మికుల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జంగయ్య, వాటర్ సప్లై ఫిట్టర్ యాదయ్య , చంద్రమౌళి, శ్రీనివాసులు, యాదమ్మ అంజమ్మ,, భీమ్ రాజ్, శివకుమారు పాండు,కార్మికులు పాల్గొన్నారు .

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన మహమ్మద్ ఖాజాబీ బేగం(73) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్, బాల చెన్నయ్య, చంద్రాజీ %దీక్షూ% పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని నాన్ చెరువు తండాకి చెందిన జటావత్ పెద్ద లక్ష్మణ్(70) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి . పెద్ద లక్ష్మణ్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. . ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరి రవి నాయక్, ఎంపీటీసీ వెంకట్ నాయక్, రాజాపూర్ మండల్ ఎస్టీ సెల్ మండల్ అధ్యక్షులు పాండు నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోపీనాయక్, జగన్ నాయక్ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు అందరూ నడుం బిగించాలి

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలకపల్లి మండల పరిధిలోని గ్రామాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలనీ పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం విద్యార్థులు వివరించారు మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. తడి మరియు పొడి చెత్త లను వేరువేరుగా ఉంచి ఊరు వెలుపలకు తరలించాలని కోరారు. స్వచ్ఛతతోనే సేవ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిచ్చ్య నాయక్ కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థినిలు తేజస్వి లహరి చందన నికిత విమల తదితరులు పాల్గొన్నారు

పై చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -బాలానగర్

మండల పరిధిలోని పెద్దరేవెల్లి గ్రామానికి చెందిన పూజ శ్రీ ఎంబీబీఎస్ పై చదువు ల కోసం బాలానగర్ మండల వైస్ ఎంపీపీ వెంకటా చారి మంగళవారం రూ. 10,వెలు పెద్ద రేవల్లి గ్రామానికి చెందిన సాదు వెంకటరెడ్డి రెడ్డి 10 వేల నగదు ని అందజేశారు. కార్యక్రమం లో పెద్ద రేవల్లి శ్రీధర్ గౌడ్,యాదయ్య గౌడ్,బాలానగర్ మండల సింగిల్ విండో డైరెక్టర్ మంజు నాయక్,మాజీ ఏఎంసి డైరెక్టర్,సుధాకర్,గణేష్ గౌడ్, కొండకల్ల యాదయ్య,పాండు, లక్ష్మయ్య భాస్కర చారి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండల రాజు



పానగల్ : ఈ నెల 5వ తేదీన పంచాయతీ కార్మికుల సమస్యల సాధనకు హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద చేపట్టనున్న గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండల రాజు పిలుపునిచ్చారు. మంగళవారం పానగల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ పానగల్ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంలో న్యాయమైన సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడంతో హైదరాబాద్ నగరంలో గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాను నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో వేటి చాకిరీ చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరిం చకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరుగు తున్న ఈ పోరాటానికి అన్నిరంగాల కార్మికులు మద్దతు తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వంశం రాము , పాన్గల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, శుక్రుడు, కిషన్ నాయక్ , తిరుపతయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల విడుదల



వనపర్తి : వచ్చే శీతాకాలం పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ అక్టోబర్ 7న చేపట్టనున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం విడుదల చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో పోస్టర్ల విడుదలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ పాల్గొని మాట్లాడారు. మహా పాదయాత్ర అలంపూర్ నుంచి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కో కన్వీనర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 7 న అలంపూర్ పట్టణం నుంచి ప్రారంభమై నవంబరు 7న హైదరాబాద్‌కు చేరుకొని బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని, విద్యా, ఉద్యోగాల్లో వాటా తదితర డిమాండ్ల సాధనకు ఈ పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



పానగల్ : పానుగల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన పాలెం రాముడుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 10 వేల చెక్కును సర్పంచ్ అనిత, ఎంపీటీసీ శ్యామల, సింగిల్ విండో డైరెక్టర్ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయుడులు లబ్దిదారునికి అందజేశారు.ఈ చెక్కు మంజూరుకు కృషిచేసిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డికి, మండల స్థాయి ప్రజా ప్రతినిధులకు, బీఆర్ఎస్ నాయకులకు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు, బీఆర్ఎస్ నాయకులకు లబ్దిదారుడు పాలెం రాముడు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకరమ్మ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మల్లేష్, వార్డుసభ్యుడు చాకలి శివ, మౌలాలీ, డబ్బ వెంకటయ్య, కురుమయ్య రాంగోపాల్, బీరయ్య, పవన్ చారీ, వెంకటేష్, గోవిందు, శివ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎంపీపీ

మదనాపురం : యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ జన్ను పద్మావతమ్మవెంకట్‌నారాయణ అన్నారు. మంగళవారం మదనాపురం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్లను అందజేసి మాట్లాడారు. క్రికెట్, వాలీబాల్ కిట్ల బ్యాగులతో పాటు టీ షర్టులు 75రకాల ఆటల మెటీరియల్స్‌ని ప్రభుత్వం అందించడం జరిగిందని పేర్కొన్నారు. యువత సద్వినియోగం చేసుకొని ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ నాగేందర్, ఎంపీఓ పుష్పా, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పంచాయతీకార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

బాల్య మిత్రునికి ఆర్థికసాయం



వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన కొట్టం రవి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. 2003 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు , స్నేహితులు కలిసి పోగుచేసిన రూ.30 వేల నగదును మంగళవారం వీపనగండ్లలో బాధితుడు కొట్టం రవికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్య పడొద్దని, ఆరోగ్యం కుదుటపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు సత్యనారాయణ, తిరుపతయ్య విజయ్ కుమార్, సుద్దుల తిరుపతి, భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..

వీపనగండ్ల మండలంలోని తుంకుంట గ్రామానికి చెందిన మాల మాద్దె మాసుం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో రాష్ట్ర పీసీసీ సభ్యులు కొల్లాపూర్ నియోజక వర్గ నాయకులు చింతలపల్లి జగదీశ్వరరావు అందించిన ఐదువేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సురగౌని, శివశంకర్ గౌడ్, నిరంజన్ గౌడ్, లో డుగు, స్వామి బోయ రామకృష్ణ, బోయ బిచ్చన్న గొల్ల, కృష్ణయ్య , మతిన్ మియా తదితరులు పాల్గొన్నారు.

జంగం భీమయ్యకు ఘన నివాళి

వీపనగండ్ల: మండల కేంద్రానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త మహేశ్వరి భర్త జంగం భీమయ్య అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం ఆయన మృతదేహానికి సీఐటీయూజిల్లా అధ్యక్షులు రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, మండలంలోని ఆయాగ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగా ఢ సంతాపం తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు యూనియన్ తరపున భీమయ్య భార్య మహేశ్వరికి రూ.11 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సుగుణబాయ్, రాధా, కమల, మాధవి, పారిజాతం, వరలక్ష్మి, ఎల్లమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | అక్టోబర్ 04. 2023 | www.navatelangana.com

ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వినతి



ఆత్మకూర్ : ఆత్మకురు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆత్మకురు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు గత వైభవాన్ని తీసుకువచ్చేందుకు రెవెన్యూ డివిజన్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే ఇక్కడ గతంలో ఉన్న ఆఫీసులో తరీలు వెళ్లినాయని గతంలో 60 రోజుల పాటు అన్ని కుల సంఘాలు ,అన్నిపార్టీ నాయకులు నిరాహార దీక్ష చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఆత్మకురును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు గడ్డం శ్రీనివాస్, రవికాంత్, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే దివంగత దయాకర్ రెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి, గాలి పంపు శ్రీనివాసులు ,మొగిలి గంగాధర్ గౌడ్, బాలకృష్ణారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పండగ సాయన్న పోరాట స్ఫూర్తిని..

భవిష్యత్ తరాలకు అందించాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సాగునీటి రాకతో మారిన పాలమూరు పల్లెల దశ
- శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్ ముదిరాజ్



నవతెలంగాణ - వనపర్తి : పండుగల సాయన్న పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ఈ తరం పై ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ కార్యాలయం)లో నిర్వహించిన ముదిరాజ్ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్ ముదిరాజ్ హాజరై మాట్లాడారు. ముందుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ 25 వేల మందితో వనపర్తిలో పండగ సాయన్న విగ్రహం ఆవిష్కరణ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రూ.2 కోట్లతో వనపర్తిలో మత్స్యకారుల భవన్ కు 5వ తేదీన శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ముదిరాజ్ లను బీసీ ఏ లో చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కులాలు తాత్కాలికమని, మానవ సంబంధాలు శాశ్వతం అన్నారు. ఆధునికత, విద్య పెరిగిన తర్వాత సమాజంలో సమూల మార్పులు వస్తాయన్నారు. ఒకనాడు గ్రామాలలో రెండు గ్లాసుల పద్ధతిపై నిత్యం గొడవలు జరిగేవని అన్నారు. మారుతున్న సమాజంలో కులాలకు అతీతంగా వృత్తులను స్వీకరిస్తున్నారన్నారు. కష్టం చేసి బతికిన వారు గొప్పవాళ్ల అన్నారు. రాబోయే ఏడాదిలో మత్స్యకారులకు ఇబ్బందులు లేకుండా చెరువులు, కుంటలను పరిశుభ్రం చేస్తామని చెప్పారు. ఆత్మీయ సమ్మేళనానికి విశేషంగా విచ్చేసిన ముదిరాజు బిడ్డలందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. శాసనమండలి సభ్యులు బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణకు ముందు.. తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితులను గుర్తు చేసుకోవాలని పూర్తి చేశారు. పాలమూరు లేబర్ దేశమంతా పనిచేసిందన్నారు. సాగునీటి రాకతో పాలమూరు పల్లెల దశమారిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ముదిరాజ్ మహాసభ ఏర్పాటు చేశామన్నారు. మత్స్యకారులే ముదిరాజులుముదిరాజులే మత్స్యకారులన్నారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ 2015 లోనే మత్స్యకారులకు ఉచిత చేపపిల్లలను చెరువుల్లో వదిలారని చెప్పారు. రాష్ట్రంలో 62 వేల మంది మత్స్యకారులు వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న ముదిరాజులందరికీ ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముదిరాజుల పట్టించుకున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. రూ.5 లక్షల బీమా ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పంచాయతీరాజ్ కింద ఉన్న చెరువులు, కుంటలు మత్స్యకారులకు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ వచ్చి, నీళ్ల వచ్చి, చాపపిల్లలు ఇచ్చినందుకే నేడు మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందన్నారు. చేపల పెంపకం మీద దృష్టి సారించి ముదిరాజ్ లు ఆర్థికంగా బలపడాలన్నారు. పాలమూరు ముదిరాజులకు పెద్ద చరిత్ర ఉన్నదన్నారు. ఇక్కడ ఎంతో మంది ముదిరాజ్ నాయకులు రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొలెమోని లక్ష్మయ్య, మునిసిపాలిటీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మత్స్యశాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ బాల్ రాజు, బీఆర్ఎస్ పట్టణ సమన్వయకర్త అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, కంచె రవి, నందిమల్ల శ్యామ్ భువనేశ్వరి, పుట్టపాకుల మహేష్, బీఆర్ఎస్ నేతలు ఆవుల రమేష్, కాగితాల గిరి తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య



వనపర్తి : దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం), కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పాల కేంద్రం ఎదురుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం గతంలో తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో లక్కీ పూర్ కేర్ ఘటనలో రైతులను అదేవిధంగా విలేకరిపైకి కేంద్ర మంత్రి, అతని కొడుకు జీపు ఎక్కించి హత్య చేసిన ఘటనలో వారిని శిక్షించాలని, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ కె ఎం రాష్ట్ర కన్వీనర్, జిల్లా కన్వీనర్లు బాల్ రెడ్డి, రాజన్న, మేకల ఆంజనేయులు,పరమేశ్వర చారి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు ఉద్యమ సందర్భంగా అక్రమ కేసులు పెట్టి రైతులను శిక్షించడం సరైంది కాదన్నారు. కేంద్ర మంత్రిని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, రైతులకు ఇచ్చిన లిఖితపూర్వక వాగ్దాలను అమలు చేయాలన్నారు. రైతులపై మోపిన తప్పుడు కేసులన్నీ ఎత్తివేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసహరించాలని కోరారు. కనీసం మద్దతు ధరల హక్కుల చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు, ఈ హామీలు అమలు చేయని పక్షంలో ఐక్య ఉద్యమాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయం జిల్లా నాయకులు వెంకటయ్య, చింతలన్న, ఆశన్న, మనివర్ధన్, అనిత, నందిమల్ల రాములు, సునీత, ఈశ్వరయ్య వెంకటమ్మ, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాలను రద్దు చేయాలని రాస్తారోకో..

ఆత్మకూర్ : కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు రద్దుచేసి రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అమరచింత పట్టణంలో మంగళవారం కిషన్ మోర్చా,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వెంకటేష్ ,రాజన్న ,అజయ్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలు రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీల హామీలు చేయాలని , ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్కింపూర్ లో రైతుల శాంతియుత ఆందోళన చేస్తున్న క్రమంలో కేంద్ర హెూం సహాయ మంత్రి ఆశిస్ మిశ్రా తనయుడు రైతులపై వాహనాన్ని నడుపుతూ నలుగురు యువ రైతులను, ఒక విలేకరి చావుకు కారణమైన వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి అంజి, మోహన్, శంకర్, విష్ణు, కార్తీక్ ,తిరుమల, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు పట్టణంలో రైతు సంఘం, ప్రజాసంఘాల నాయకులు మంగళవారం బ్లాక్ డే సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్ గ్రేసియ చెల్లించాలని, నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాబర్ట్, వ్యవసాయ సంఘ అధ్యక్షులు ఏస్.రాజు, ఉపాధ్యక్షులు ఏస్.అజయ్ ,ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కష్ట జీవులను విస్మరిస్తే కాలగర్భంలో కలవడం ఖాయం

- 100వ రోజుల రిలే దీక్షల ముగింపులో తలలపై చెప్పులు మోస్తూ వినూత్న నిరసన

వనపర్తి : కష్టజీవులు, కార్మికులను విస్మరించిన పాలకులు కాలగర్భంలో కలవడం ఖాయం అని పలువురు వక్తలు హెచ్చరించారు. మంగళవారం వనపర్తి కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వీపర్ల వందరోజుల రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా తలపై చెప్పులను మోస్తూ వినూత్న నిరసన తెలిపారు. కేసీఆర్ కు ఓటేసినందుకు చెప్పుతో కొట్టుకొని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తగిన బుద్ధి చెప్తామన్నారు. ముగింపు కార్యక్రమానికి భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పీ. కళా వతమ్మ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎ రవీందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె. మాసన్న ముఖ్య, ప్రత్యేక అతిథులుగా హాజరై నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల జీతం పెంపు తదితర డిమాండ్ల సాధన కోసం వంద రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం దారుణమన్నారు. గతంలో అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించి, నీటిఫిరంగులను ప్రయోగించి , విద్యుత్ ఉద్యమంపై కాల్పులు జరిపిన వాళ్ల అధికారం కోల్పోయారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీలు, పంచాయతీ కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు, రెండవ ఏఎన్ఎంలు తమ డిమాండ్ నెరవేర్చాలని చేస్తున్న ఉద్యమాలను సీఎం కేసీఆర్ పట్టించుకోవడంలేదని, ఇందుకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్వీపర్లకు నెలకు 1623 రూపాయల జీతం ఇస్తు న్నారని, వృద్ధులకు ఇచ్చే ఆసరా పింఛన్ కంటే ఇది తక్కువ అన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీ రోజు కు రూ.600 ఇస్తున్నారని, ఉపాధి కూలీ 272 రూపాయలని, స్వీపర్లకు రోజుకు రూ.60లు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.లు 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పోరాటాన్ని తత్కాలికంగా మాత్రమే విరమిస్తున్నామని, పాలకులు పట్టించుకోకుంటే మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. స్వాతంత్రం, ప్రత్యేక తెలంగాణ పోరాటాల వల్లనే వచ్చాయన్నారు. స్వీపర్లు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంల స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి, ఖాజా పాషా నాయకులు ఖయ్యూం, రమేష్ గోపాల్ గౌడ్, ఆలిక్, వెంకటయ్య, నాగమ్మ, గట్టమ్మ, అక్కమ్మ, చంద్రమ్మ, బీ. జాన్సీ, నూరాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్‌లో డీటీఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు

- డీటీఎఫ్ నాయకులు



వనపర్తి : అక్టోబర్ 15 ,16,17 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్స్ లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు నిర్వహించనున్నామని, ఈ మహాసభలకు పెద్ద ఎత్తున వనపర్తి జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు తరలి రావాల్సిందిగా డీ టీఎఫ్ నాయకులు కే. యోసేపు, మద్దిలేటి, చిన్న రాములు కోరారు. "మంచి ప్రభుత్వ బడి, మంచి విద్య" ప్రజలందరి హక్కు అనే ప్రధాన అంశంపై ఈ సభలు నిర్వహిస్తారని తెలిపారు . తెలంగాణ రాష్ట్రంలో విద్యా సంక్షో భంలో కోల్పోయిందని, విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యారంగ సమస్యలను చర్చించడానికి మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. ఈ సభలలో డాక్టర్ వికాస్ గుప్తా జాతీయ విద్యా విధానం 2020 ఉన్నత విద్యారంగంలోని సవాళ్లు, ఎస్ వేణుగోపాల్ సంక్షుభిత సమాజంలో రాజకీయ ఆర్థిక పరిస్థితులు, కన్నెగంటి రవి వ్యవసాయ రంగం రైతాంగ ఉద్యమాలు, ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వాల పాలనలో ప్రజల హక్కులు, కే శ్రీనివాస్ ప్రజాస్వామ్యంలో ప్రసారమాధ్యమాల పాత్ర, ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే సాహిత్యం మహిళలు, పీ. వరలక్ష్మి సాంస్కృతిక రంగంలో తిరోగమన ధోరణులు, డీ రమేష్ పట్నాయక్ జాతీయ విద్యా విధానం 2020 పాఠశాల విద్యారంగంలోని సవాళ్లు, ప్రొఫెసర్ కె లక్ష్మీనా రాయణ కార్పొరేటీకరణలో దళితులు ఆదివాసీలు అనే అంశాలపై ప్రసంగిస్తారన్నారు. ఈ ప్రసంగపాఠాల నుంచి ఉపాధ్యాయులు అవగాహన చేసుకొని విద్యాభివృద్ధికి మరింత పాటుపడే అవకా శాలు ఉంటాయన్నారు. ఈ సభలలో ప్రతి ఉపాధ్యా యుడు పాల్గొని భాగస్వాములై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం విద్యారంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని, ఉపాధ్యాయుల నియా మకాలు చేపట్టకుండా ,ప్రమోషన్లు అర్థాంతరంగా ఆగిపోయే పరిస్థితులు కల్పించి విద్యా ప్రమాణాలు కుంటుబడడానికి కారణమైందన్నారు. గత దశాబ్ద కాలంగా ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగానికి బడ్జెట్లో 10.5 నుంచి 6.5 శాతానికి బడ్జెట్ పడిపోయిందని, ఫలితంగా విద్యారంగంలో తిరోగమన ధోరణులు కనిపించడం మొదలైందని తెలిపారు. విద్యారంగంపై గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వం ఏనాడు సమీక్ష జరపలేదని, సమస్యలు తెలుసుకోలేదని డిమాండ్ల సాధనకై చేసిన ఉద్యమాల ప్రాతినిధ్యాలను పట్టించుకోకుండా తీరని నిర్లక్ష్యానికి గురిచేశారన్నారు. ఈ సభల ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ప్రొఫెసర్ హరగోపాల్ ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం విడనాడి ప్రభుత్వం విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీ. శ్రీనివాసులు, చంద్రశేఖర్ , శివారెడ్డి , ఆర్ శ్రీనివాస్ గౌడ్ , నాగేశ్వర్ రెడ్డి ,శాంతన్న , ఏ. స్వామి , ఎం.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రామన్ గట్టు రిజర్వాయర్ నిర్మాణానికి నేడు భూమి పూజ

పానగల్ :మండలంలోని రామన్గట్టు ప్రాజెక్టు నిర్మాణానికి రూ.70 కోట్లతో చేపట్టను పనులకు బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి భూమిపూజ చేయను న్నట్లు పాన్గల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు మండ లంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొనాలని కోరారు.

ఎంపీడీఓకు వినతి



మదనాపురం : ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ నాగేందర్‌కి మదనాపురం కాంగ్రెస్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా మదనాపురం పట్టణంలో ఆవులకు, కుక్కలకు, పందులకు రకరకాల వ్యాధులు సోకుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో చుట్టూ పక్కల నివాసముంటున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు,చిన్నారులు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు స్థానిక పశు వైద్యాదికారులకు జీవాల పట్ల సమాచారం అందించి మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యశీల రెడ్డి, రామ చంద్రయ్య, జగదీష్, ఆవుల రాఘవేంద్ర, మహేష్ కుమార్,రామకృష్ణ, కోటేశ్వర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులందరికీ జీవన భృతి కల్పించాలి



ఆత్మకూర్ : తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అమర చింత మండల కేంద్రంలో మార్క్స్ భవన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా బీడీ వర్కర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ . సామేల్ ,అరుణ్ కుమార్ ,జిల్లా సహాయ కార్యదర్శి సిరాజు , బీ. భక్తు రాజు జిల్లా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికు లకు అందరికీ జీవన భృతి కల్పిస్తామని గతంలో చెప్పడం జరిగిందని, కానీ కొందరికి ఇస్తున్నారని, అందరికీ జీవన భృతి కల్పించాలని కోరారు . అదేవిధంగా బీడీ కార్మికుల పింఛన్‌ను రూ.4016లకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ షేక్‌చాంద్ పాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుమిత్రమ్మ, నీలమ్మ, సువార్తమ్మ , గౌసియా బేగం, ఇంద్రజ ,యశోద, జిలాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ



వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన జంగం భీమేశ్వర్, తూంకుంట గ్రామానికి చెందిన, మద్దెల, మాసూమ్, ఆరోగ్యంతో బాధపడుతూ మంగళ వారం మృతి చెందారు కుటుంబాలను పరామర్శించి పా ర్థిహ దేహానికి పూలమా లవేసి నివాళులర్పించారు ఇదే గ్రామానికి చెందిన పోస్ట్మాస్టర్, షబ్బీర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం జరిగింది వారి కుటుంబాలను పరామర్శించి మీరేం కల్పించారు వీరి వెంట తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సత్యనారాయణ గౌడ్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, లోక రెడ్డి, వేటూరి కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు

ఆర్థికసాయం..



రేవల్లి :నాగపూర్ గ్రామానికి చెందిన కోనేరు హను మంతు మంగళ వారం ఉదయం 7:30 గంటల సమయంలో హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నాగపూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నేతలు సుల్తాన్ ,వేణుగోపాల్ " సత్య శీలా రెడ్డి " తో చెప్పగా మేఘ రెడ్డితో మాట్లాడి రూ. 5000 /-లు ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు పంపించారని, నాగపూర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొడ్డి మల్లయ్య ,యూత్ ప్రెసిడెంట్ కార్తీక్ రెడ్డి, యువకులు సుభాహన్, మధుకర్ రెడ్డి, నాగరాజు, చిట్టి రాజుల మల్లేష్ తదితరులు అందజేశారు.

నేడు కలెక్టర్ కార్యాలయం ముట్టడి

- రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్

తెలకపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత ఆరు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో నిరసన సమ్మెలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించకుండా కిరాణా కోట్లలో తీసుకొచ్చిన వస్తువులకు బిల్లులు చెల్లించకుండా చాలా ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులు గత కొన్ని నెలలుగా అనేక ఇబ్బంది పడి ఏజెన్సీలు నడుపుతుంటే ప్రభుత్వం వారికి బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని అన్నారు కాబట్టి ప్రభుత్వ తీరుని నిరసిస్తూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సరస్వతి, స్వప్న ,గీతా, రాణి, ప్రశాంతి ,పార్వతమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా శేఖర్ గౌడ్

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన అంతటి చంద్రశేఖర్ గౌడ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నాపై నమ్మకం ఉంచి నియమించినందుకు డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టనంత రెడ్డి, శివసేన రెడ్డి, కొడిదల రాము, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు.

ఐదు సంవత్సరాల నుంచి వికలాంగుల పెన్షన్ రాలేదు

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

వికలాంగుల పించను దరఖాస్తు చేసుకోని. ఐదు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న..పించను రావటం లేదు. ముక్కిడిగుండం వికలాంగుడు శంకర్ నాయక్ మంగళవారం ఆవేదన. వ్యక్తపరిచారు కొల్లాపూర్ మండలములోని ముక్కిడిగుండం గిరిజన యువకుడు పాత్లావత్ శంకర్ నాయక్ తండ్రి పాత్లావత్ సీతా నాయక్ గత ఆరు సంవత్సరాల క్రితం సచ్చుతో ఒక కాలు చెయ్యి పని చేయడం లేదు.గత ఆరు సంవత్సరాల నుండి మానసికంగా శారీరకంగా అనేక ఇబ్బందులు పడుతున్నాను. గ్రామంలో గ్రామా సర్పంచ్ మండల ఎంపీపీ గ్రామస్తులైన వారికి చెప్పిన నాకు పంచిన్ రావడం లేదు.కావున ఇప్పటికైనా సంబందించిన అధికారులు స్పందించి పరిశీలించి నాకు పించన్ వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.నాకు పెళ్ళాం ముగ్గురు పిల్లలు ఉన్నారు. జీవనం కష్టంగా ఉంది.లేనిచో ఎంపీడీవో కార్యాలయం ఎదుట కూర్చుని నిరాహారదీక్ష చేపడుతానన్ని తెలిపారు.

పాఠశాల చైర్మన్ వంట చేస్తున్న..



వంగూరు : మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెతో జడ్పిహెచ్ఎస్ పోల్కంపల్లి లో మంగళవారం భోజనం సిద్ధం చేస్తున్న ఎస్ఎంసి చైర్మన్ సురివి బాలయ్య. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు తలపెట్టిన సమ్మె ప్రభావం పోల్కంపల్లి పాఠశాలలో కూడా చూపించింది జడ్పీహెచ్ఎస్ కంపెనీలో మధ్యాహ్న భోజన కార్మికులు హాజరుకానందున పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలయ్య విద్యార్థులకు భోజనము చేసి వసతి కల్పించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయ సమితమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థులకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువమంది పేద విద్యార్థులు వెనుకబడ్డ వర్గాలకు చెందిన వారి పిల్లలు చదువుకుంటారని కావున విద్యార్థుల అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.

మిషన్ భగీరథ నీటి కనెక్షన్లను చైర్మన్ పరిశీలన

కొల్లాపూర్ : 18,4వ వార్డులలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర చారి మంగళవారం మిషన్ భగీరథ నీటి కనెక్షన్లను పరిశీలించి నీటి విడుదలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మెన్ వార్డులో తిరుగుతూ వార్డులలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో మిషన్ భగీరథ నీటి కనెక్షన్లను స్వయంగా పరిశీలించి నీటి విడుదలను పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మెన్ తో పాటు కౌన్సిలర్లు కర్నే అలివేలు వాసు, పసుపుల కృష్ణ కో ఆప్షన్ సభ్యులు రుక్మద్దిన్ బిఆర్ఎస్ నాయకులు బోరెల్లి మహేష్ , ఎల్ఐసి పాషా , కుమార్ ,మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతుందని అలాగే కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత అయిన బీరం హర్షవర్ధన్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించండి

నవతెలంగాణ- తాడూరు

రైతులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించండి బహుజన్ ముక్తి పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ తాడూరు మండల కేంద్రంలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ రైతు పండించినటువంటి పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయిందని 2014 ఎన్నికల ముందు బిజెపి పార్టీ ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల మేరకు పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు 10 సంవత్సరాలు అవుతున్న ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేసిందన్నారు. ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా ఓడించి తీరాలని అందుకు రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ నరిగె నరేందర్,వ్యవసాయ సంఘం నాయకులు బంగారోళ్ళ నిరంజన్ అంబేద్కర్ సంఘం నాయకులు జెట్టి చంద్రయ్య ఎర్రోళ్ల రాజు పోసగాళ్ల పరశుములు రైతులు బాల నాగయ్య పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి పెంచాలి

నవతెలంగాణ- బిజినేపల్లి.

అక్టోబర్ 3 నవతెలంగాణ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పి ఆర్ సి లో ప్రకటించిన ఐదు శాతం మధ్యంతర భృతి శాస్త్రీయంగా లేదు వెంటనే పున సమీక్షించి 15 శాతం చెల్లించాలని కోరారు. గత పిఆర్సి లో చెల్లించాల్సిన బకాయిలను మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను జిపిఎఫ్ బిల్లులను ఆర్జిత సెలవుల బకాయిలను వెంటనే చెల్లించాలి యూఎస్పిసి పిలుపుమేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి సుదర్శన్ నాగరాజు పూర్ణ చంద్రకళ రాధ గాయత్రి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కోకో పోటీలలో కల్వకుర్తి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -కల్వకుర్తి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 కోకో పోటీలలో పట్టణానికి చెందిన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. కే కార్తీక్, సాకేత్ అనే విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రిన్సిపాల్ రేణుధర్, అధ్యాపక బృందం మంగళవారం వారిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలస్వామి మౌనిక డైరెక్టర్ తలసాని లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకువస్తా..



ఊరుకొండ : కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విద్యార్థులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి టిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు దిశగా కృషి చేస్తామని ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కైసర్ అన్నారు. మంగళవారం కైసర్ నవతెలంగాణతో మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేట ముంచిందని విమర్శించారు. ప్రతి ఏటా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఉసురుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కొట్టుకపోవడం ఖాయమని అన్నారు. తనను ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడిగా ఎంపిక చేయడానికి కృషిచేసిన మాదారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఎన్ఎస్ యుఐ అధ్యక్ష పదవికి తగిన న్యాయం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

వంశీచంద్ రెడ్డితో కసిరెడ్డి నారాయణరెడ్డి భేటీ

నవతెలంగాణ -కల్వకుర్తి

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సి డబ్ల్యు సి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి తో మంగళవారం భేటీ అయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తో పాటు వంశీచంద్ రెడ్డి ని కలిసిన వారు నియోజవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను చర్చించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తేదీ ఖరారు గురించి చర్చించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డిని వంశీ అభినందించారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు



గ్యారెంటీ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు.

-ఈనెల 6న కాంగ్రెస్ లో చేరనున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

కాంగ్రెస్ పార్టీ పథకాల పట్ల ఆకర్షితులైన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ లు ఈనెల 6 వ తేదీన ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. నియోజవర్గానికి చెందిన ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఢిల్లీలో పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అనంతరం ఈనెల 15 వ తేదీలోపు కల్వకుర్తి నియోజకవర్గం లో దాదాపు 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఖాతాలో దాచుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలి

- డబ్బులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- జి. కృష్ణయ్య యాదవ్, సర్పంచ్, తాడూర్

నవ తెలంగాణా - అచ్చంపేట్ రూరల్



మా గ్రామస్థుడైన పి. వినోద్ కుమార్ ఖాతాలోని డబ్బులను డ్రా చేసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వినోద్‌కుమార్ తల్లికి ఆసుపత్రిలో వైద్యం చేయించాల్సి వుందని, వైద్య ఖర్చులకు వెంటనే 5 లక్షల రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు వారంలో సర్దుబాటు చేయాలని మేనేజర్‌ను ఫోన్‌లో అడిగాను. నా చేతుల్లో ఏమీ లేదు, ఆర్‌బిఐ అధికారులు విచారణ చేస్తున్నారు, డబ్బులు సర్దుబాటు చేసే అధికారం నా పరిధిలో లేదని మేనేజర్ చెప్పుతున్నాడు. డబ్బులు ఇచ్చేంత వరకు ఇక్కడినుండి కదిలేది లేదు.

నా డబ్బులు నాకు వెంటనే ఇవ్వాలి
అవంచ అనిత, నకిలీ ఫిక్స్‌డ్ బాండ్‌తో
4 లక్షల రూపాయలు మోసమోయిన మహిళ

నా భర్త చనిపోయిన తర్వాత రైతు భీమా పథకము క్రింద ప్రభుత్వం ఇచ్చిన 5 లక్షల రూపాయలలో లక్ష రూపాయలు నా భర్త చేసిన అప్పులు తీర్చగా మిగిలిన 4 లక్షల రూపాయలను బ్యాంకు మేనేజర్ గారి సలహాను నమ్మి నా పిల్లల భవిష్యత్తు దృష్ట్యా బ్యాంకులో డబ్బులు ఇచ్చాను. కానీ ఆరోజు వున్న ఉద్యోగి నకిలీ బాండ్ పేపర్ ఇచ్చి మమ్ములను మోసం చేస్తాడని తెలువదు. నెల నెలా మిత్తి డబ్బులు వస్తాయని ఆశతో ఎదురు చూసి ఎంతకీ రాకపోవడంతో దాదాపు నెల రోజుల క్రితం బ్యాంక్ మేనేజర్‌ను కలిసి బాండ్ పేపర్‌ను చూయించగా, ఇది బ్యాంకుకు సంబంధించిన బాండు పేపర్ కాదని, డబ్బులు లేవని చెప్పడంతో ఏమి చేయాలో తెలియక, నెల రోజులుగా తిరుగుతున్నా కాని ఇంతవరకు నా డబ్బులు నాకు ఇవ్వడం లేదు. ప్రభుత్వ బ్యాంకు అని నమ్మి ఇందులో జమ చేశాము, ఇలా మోసం చేస్తారని అనుకోలేదు. నేను, నా పిల్లలు ఎలా బ్రతుకాలి ?

ఆర్‌బిఐ అధికారులు వచ్చి విచారించారు
మేనేజర్ అందుబాటులో లేరు, సమాచారం నేను ఇవ్వను
చంద్రశేఖర్, డిప్యూటీ మేనేజర్

బ్యాంకులో డబ్బులు కాజేసిన అంశంపై నేను ఏమి మాట్లాడలేను, ఆర్‌బిఐ అధికారులు వచ్చి విచారణ చేసి వెళ్లారు. ఇతర విషయాలు మేనేజర్ గారిని అడుగంటి.

ఫోన్ కాల్ అటెండ్ చేయని మేనేజర్

ఖాతాదారుల అకౌంట్‌ల నుండి, నకిలీ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు ఇచ్చి డబ్బులతో ఉడాయించిన బ్యాంకు సిబ్బంది, వాస్తవాల నిర్ధారణ కొరకు బ్యాంకు మేనేజర్ హుస్సేన్ బాషాకు నవ తెలంగాణ పాత్రికేయుడు నారాయణ రావు ఎన్ని పర్యాయాలు ఫోన్ ద్వారా సంప్రదించినా మేనేజర్ ఫోన్ కాల్‌ను అటెండ్ చేయలేదు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశాల అందోళనలు



కందనూలులో..

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో మంగళవారం సభ నిర్వహించి అనంతరం ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చేసి ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ బాబురావు గారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది ఆశ వర్కర్లు గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు చేస్తున్న పనికి ఎలాంటి విలువ లేకుండా పోతుందన్నారు. కాబట్టి ఆశ వర్కర్లకు ఫిక్స్ డు వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు సిఐటియు జిల్లా కోశాధికారి అశోక్ ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు కళావతి,వర్కర్ల జిల్లా నాయకురాలు వరలక్ష్మి దేవి, శశికళ శివ లీల, చెన్నమ్మ సువర్ణ గౌరమ్మదేవి, గీత, దీప అరుణ సుజాత శకుంతల సువర్ణ, రేణుక మహాలక్ష్మి బాలమణి .తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె రోజు రోజుకు మరింత ఉధృతం అవుతుంది. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు మంగళవారం ముట్టడించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మంగళవారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చేసి ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి రాఘవేంద్రకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు కళావతి,వర్కర్ల జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివ లీల, చెన్నమ్మ గౌరమ్మ, ఒకలా దేవి, గీత, దీప అరుణ, రేణుక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

వంగూరు : రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వంగూరు మండల ఆశా వర్కర్స్ బయలుదేరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు చంద్రకళ ఉమాదేవి సుమతమ్మ సూర్య కళ వెంకటమ్మ ప్రియాంక వసంత అలివేల స్వాతి అన్నపూర్ణ ఆశ వర్కర్లు పాల్గొన్నారు

అచ్చంపేట్ రూరల్ : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో మంగళవారం ఆశా వర్కర్ లందరూ అంబేద్కర్ చౌరస్తా నుండి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందల దాదాపు గంట



అచ్చంపేట రూరల్ లో..

పాటు ధర్నా చేసి ఎమ్మెల్యే పిఏ హరి కృష్ణకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస. మల్లేష్, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె రజిత, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ్యానాయక్ ,ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ. నిర్మల, ఆశా వర్కర్లు సైదమ్మ, ఎన్. నిర్మల, మణెమ్మ అలివేల , పార్వతమ్మ శ్యామలఎ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి. సయ్యద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు, పాల్గొన్నారు.

ఊరుకొండ : ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఆశ కార్యకర్తలు కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు భూషమోని ఆంజనేయులు , ఆశా కార్యకర్తలు ప్రభావతి, నర్మద, పుష్ప, నిర్మల, జయమ్మ, భాగ్య, రాధ, అమృత, మణెమ్మ రాణి, వెంకటమ్మ, బాలమణి, మంజుల, జానకమ్మ, జంగమ్మ సరస్వతి, సుజాత, చంద్రకళ, పద్మ, భాగ్య నాగమణి, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల బుర్రకథ చెప్తూ నిరసన

వంగూరు : వంగూరు మండల కేంద్రంలో తాహాసిల్దార్ కార్యాల య ఆవరణంలో అంగన్వాడి ఉద్యోగుల అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వంగూరు మండలంలో మంగళవారం అంగన్వాడీ ఉద్యోగులు బుర్రకథ చెప్తూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి శిరీష , అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు సుచరిత, అలివేలమ్మ, మమత ,మంజుల ,అరుణ ఉమారాణి లక్ష్మమ్మ పద్మ సూర్య అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని బస్ షెల్టర్ దగ్గర అంగన్వాడి ఉద్యోగులు ఆయాలు



చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయిలీల,మండలఅంగన్వాడీ ఉద్యోగులు, ఆయాలు జ్యోతి, అలివేల, గీత, మాధవి, విద్యావతి, చంద్రకళ, భారతి, ఖాజాబీ, చెన్నమ్మ, శివలీల తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అంగన్వాడి ఉద్యోగులు మండల కేంద్రంలో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల ప్రాజెక్టు కార్యదర్శి డి చంద్రకళ నాగర్ కర్నూల్ ప్రాజెక్టు కార్యదర్శి డి చంద్రకళ తోపాటు అంగన్వాడి ఉద్యోగుల మండల అధ్యక్షురాలు జహీరా బేగం ప్రభావతమ్మ సుకన్య ,అక్సరి, విద్యావతి, సులోచన, శ్రీలత, సుగుణ, అలివేలు వివిధ గ్రామాల అంగన్వాడి ఉద్యోగులు ఆయాలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల కేంద్రంలో అంగన్వాడీల నిరవధిక సమ్మె సోమవారం 23వ రోజు చేరుకుంది. ఈ కార్యక్రమంలో శారదా సరిత పద్మ సునీత గౌరమ్మ అలివేలు నిర్మల నాగలక్ష్మి నిర్మల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరి ంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు.మంగళవారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వేదట వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. . ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ మల్లయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



కల్వకుర్తి టౌన్‌లో..

వంగూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26,వెలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం 6 రోజుకు చేరుకున్న మధ్యాహ్నం భోజనం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం కార్మికులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి: ఎస్‌కెఎం

నవ తెలంగాణ కందనూలు



కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న విద్యుత్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయనందుకు నిరసనగా ఎస్కేయం గెలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో మంగళవారం నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్కేయం రాష్ట నాయకులు ఎం శ్రీనివాసులు వార్ల వెంకటయ్యలు మాట్లాడుతూ దేశంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలు ఉపసంహరించుకున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని నాలుగు రైతులు ఒక జర్నలిస్టు మరణానికి కారణమైన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిని బర్తరఫ్ చేయాలని అతని కుమారుని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కృష్ణాజీ ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి రవీందర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ ,తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్, బాలరాజు, ఏఐటీయూసీ నాయకులు కొత్త రామస్వామి, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

మళ్ళీ మనకు నోబెల్ ఎప్పుడు ?

కందనూలు : అట్టో సెకండ్ పల్స్ ఆఫ్ లేజర్ లైట్ ద్వారా పదార్థం లోని ఎలక్ట్రాన్ డైనమిక్స్ అధ్యయనం చేసిన ముగ్గురు ఫిజిక్స్ శాస్త్రవేత్తలు పియరీ అగోస్టినీ,ఫెరెన్స్ క్రౌజ్,అన్నే ఎల్ హుల్లియర్ లకు ఫిజిక్స్ విభాగంలో 2023 సంవత్సరానికి గాను నోబెల్ బహుమతి దక్కడం పట్ల శ్రీ శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ హర్షం వ్యక్తంచేసింది.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి, ఫిజిక్స్ ఫ్యాకల్టీ,కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఇస్రో చంద్రయాన్,మంగళ్ యాన్, ఆదిత్య ఎల్ 1 వంటి ప్రయోగాలతో అంతరిక్షంలో అద్భుతాలు సృష్టిస్తున్న మన దేశ విజయాలు బాగానే వున్న, స్వాతంత్ర్యం రాక ముందే మన దేశం నుంచి సాహిత్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్, ఫిజిక్స్ లో సి.వి.రామన్ మన దేశం పౌరసత్వం నుంచి నోబెల్ గెలిస్తే, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన మన దేశ పౌరసత్వం నుంచి సాహిత్యం, ఫిజిక్స్ లో మన పరిశోధనలు నోబెల్ స్థాయిలో లేకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చెందాల్సిన అంశమన్నారు. సి.వి.రామన్, శ్రీనివాస రామానుజన్,విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం,హోం జహంగీర్ బాబా,సత్యేంద్ర నాథ్ బోస్,మేఘనాథ్ సాహా వంటి విశ్వ విఖ్యాత భారతీయ శాస్త్రవేత్త ల స్ఫూర్తితో మన దేశ ప్రగతి ముందుకెళ్ళాలని అన్నారు.ఫిజిక్స్ అరుణ్ కుమార్, కొత్వాల్ కార్తీక్, శ్రీనివాసులు, రవికిరణ్ రెడ్డి, ఎల్లన్న, మహేష్, స్వామి, శివ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

జూపల్లి సమక్షంలో సమక్షంలో టిఆర్ఎస్‌లోకి చేరిక

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని యాపట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ పాటుగా దాదాపు25మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు చిన్న కార్మాముల గ్రామానికి చెందిన గుమ్మకొండ గణేష్ సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో హైద్రాబాద్ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మంత్రి జూపల్లి కృష్ణారావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ,పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, పెద్దకొత్తపల్లి జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య ,మండల సీనియర్ నాయకులు దండు నరసింహ , కోడేరు మహేశ్వర్ రెడ్డి మరియు మండలంలోని ఇతర ప్రస్తుత, మాజీ ప్రజాపతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగి చేతివాటం లక్షలాధి రూపాయలు స్వాహా

- ఖాతాదారుల ఆందోళనతో ఉద్రిక్తత
- విషయం బయటికి పొక్కకుండా ఆర్‌బిఐ అధికారుల విచారణ
- విచారణ అనంతరం అన్ని విషయాలు చెబుతాం : ఫోన్‌లో మేనేజర్ హుస్సేన్ బాబ

నవతెలంగాణ - అచ్చంపేట్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ జాతీయ బ్యాంకు అయిన భారతీయ స్టేట్ బ్యాంకు, ఎడిబి, అచ్చంపేట బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న ఒక క్యాషియర్ చేతి వాటం ప్రదర్శించి దాదాపు 14లక్షల రూపాయలు ఖాతాదారుల అకౌంట్ నుండి మరియు నఖిలీ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు ఇచ్చి 4 లక్షల రూపాయలు డ్రా చేసుకొని ఉడాయించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మంగళవారం నాడు ఖాతాదారులు ఆందోళన చేపట్టడంతో బ్యాంక్‌లో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకొని గందరగోళ పరిస్థితి నెలకొంది. వివరాలలోకి వెళ్లితే ఉప్పునుంతల మండలం, తాడూరు గ్రామానికి చెందిన పిల్లిగండ్ల వినోద్ కుమార్ తన సేవింగ్స్ ఖాతాలో వున్న 14 లక్షల రూపాయలు డ్రా చేసేందుకు వెళ్ళగా అకౌంట్‌లో సరిపడా డబ్బులు లేవని బ్యాంక్ సిబ్బంది చెప్పడంతో కంగుతిన్న వినోద్ కుమార్ తన గ్రామ సర్పంచ్ జి. కృష్ణయ్య యాదవ్‌కు విషయం చెప్పడంతో బ్యాంకుకు వెంటనే చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని పట్టుబడడంతో ఖాతాదారులు అయోమయానికి గురై జాతీయ బ్యాంకులోనే ఇంతటి మోసాలు జరుగుతున్నాయంటే మా డబ్బులకు భరోసా ఏమిటని ? డబ్బులు కాజేసిన ఉద్యోగిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఖాతాలో వున్న తమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని పట్టుబట్టారు. వారం రోజుల క్రితమే డబ్బులు కాజేసిన క్యాషియర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోద్ అయినట్లు చర్చనీయాంశంగా మారింది.

నకిలీ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ ఇచ్చి డబ్బులు స్వాహా

ఇంకోక ఘటనలో నడిరపల్లి గ్రామానికి చెందిన అవంచ అనిత తన భర్త చనిపోతే రైతు భీమా పథకము క్రింద ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులలో 4 లక్షల రూపాయలను బ్యాంకు మేనేజర్ అభ్యర్థన మేరకు తాతాపు 5 నెలల క్రితం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయగా అదే ఉద్యోగి నఖిలీ ఫిక్స్‌డ్ బాండ్ ఇచ్చి అట్టి డబ్బులను కాజేసి ఉడాయించాడు. ఇవేమి తెలియని అనిత నెల నెలా వస్తాయన్న మిత్తి డబ్బులు ఎంతకి రాకపోవడంతో బ్యాంకు మేనేజర్‌ను కలిసి విషయం తెలుపగా పరిశీలించిన మేనేజర్ ఇది ఓరిజినల్ బాండ్ కాదు, దీనికి మా బ్యాంకుకు సంబంధం లేదని చెప్పడంతో హతాసురాల్కైన అనిత న్యాయం చేయాలంటూ నెల రోజులుగా తిండి తిప్పలు లేకుండా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న విషయాన్ని బ్యాంకు అధికారులు బయటికి పొక్కనీవకుండా మేనేజ్ చేస్తూ వస్తున్నారు. మంగళవారం నాడు నవతెలంగాణ పాత్రికేయులతో విషయం చెప్పుకొంటు గుండెలవిశేలా విలపించారు.

మండలానికి చేరుకున్న బతుకమ్మ చీరలు

ఉప్పునుంతల : ఉప్పు నుంతల మండలం లో బతుకమ్మ చీరలు గ్రామ పంచాయతీ లకు పంపిణీ చేయనైనది.ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఏపిఎం, ఏపీవో, సి సి ఎస్, పాల్గొన్నారు.

తాడూర్: మండలానికి చేరుకున్న బతుకమ్మ చీరలు తాడూరు మండలంలోని 24 గ్రామపంచాయతీలకు 10491 బతుకమ్మ చీరలు వచ్చాయని ఎంపీడీవో గంగ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ చీరలను గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా డీలర్లకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు పండుగను పురస్కరించుకొని బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు

ఫుట్ బాల్ అండర్- 14,అండర్ -17 కు సిఎన్ఆర్ విద్యార్థుల ఎంపిక..

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ లో జరిగిన మండల స్థాయి ఫుట్బాల్ పోటీలలో సిఎన్ఆర్ విద్యార్థులు యక్షిత్, జస్వంత్, చరణ్ తేజ్. శ్రేష్ట నక్షత్ర (7వ తరగతి), హరిణి,తన్మై, ఇందు,అక్షిత.(9వ), శ్రీనిధి(10వ), త్రిశలేశ్వర్,లాస్య (6వ) ఎంపికయ్యారు ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ సి భాస్కరరావు ప్రిన్సిపాల్ రాజశేఖర్ శర్మ యాజమాన్యం ఫసీ యోద్దీన్, వెంకటేశ్వర్ రావు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,నరేష్ ఆనంద్,మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు.

రుణమాఫీని జమచేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న



జోగులాంబ గద్వాల : రైతుల ఖాతాలో రుణమాఫీ డబ్బులని జమచేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న కోరారు. మంగళవారం గద్వాల జిల్లాలోని కెనరా బ్యాంక్ నుంచి వ్యవసాయ రుణాలు తీసుకున్న లింగనవాయి, క్యాతూర్ తదితర గ్రామాల రైతులకు ఇంతవరకు లక్ష రూపాయల రుణ మాఫీ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమకాలేదని తెలంగాణ రైతు సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం పరిపాలన విభాగం అధికారి వీరభద్రప్ప కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించి 50 రోజులు గడిచిన అన్ని బ్యాంకులలో రుణమాఫీ నగదును రైతుల ఖాతాలో జమ చేసినప్పటికీ కేవలం కెనరా బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులకు మాత్రం రుణమాఫీ కావడం లేదని, ఈ విషయంపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంబంధిత కెనరా బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులను కలిసిన సరైన సమాధానం రాకపోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నారని పేర్కొ న్నారు. తక్షణమే కలెక్టర్, ప్రభుత్వ యంత్రాంగం, వ్యవసా య శాఖ మంత్రి వర్యులు స్పందించి తక్షణమే రుణమాఫీ నగదును రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ సమస్యపై పరిపాలన విభాగం అధికారి స్పందిస్తూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి అధికా రుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు రుణమాఫీ అయ్యేవిధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, వీ.వీ నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రేపల్లె దేవదాస్, ప్రభుదాస్, కేవీపీఎస్ నాయకులు సవారన్న ,బజారన్న తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన మున్సిపల్ కార్మికులు



జోగులాంబ గద్వాల : మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహి స్తున్న మహా ధర్నాకు గద్వాల మున్సిపాలిటీలో పనిచేయుచున్న కార్మికులు అధిక సంఖ్యలో రైలులో తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని గద్వాల, ఐజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీల నుంచి అన్ని విభాగాలకు చెందిన కార్మికులు రైలు, వాహనాల్లో అధిక సంఖ్యలో తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీ.గట్టన్న, గద్వాల పట్టణ అధ్యక్షులు ఎం. రాజేష్, ప్రధాన కార్యదర్శి ఆటో నరసింహ, నాయకులు మౌలాలీ, రవి, శ్రీనివాసులు, మహేష్ తదితరులు ఉన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతు సంఘాల నాయకుల డిమాండ్



జోగులాంబ గద్వాల : కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘాల నాయకుల డిమాండ్ చేశారు. మంగళవారం దేశవ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, అలాగే విద్యుత్ సవరణ బిల్లు 2020ను ఉపసంహ రించుకోవాలని దేశవ్యాప్తంగా రైతులు సాగించిన పోరాటంలో భాగంగా లెక్కింపురి కేరిలో రైతులపై కారు ఎక్కించి నలుగురు రైతులను చంపి అలాగే ఒక విలేకరిని చంపిన మంత్రి కుమారుడు ఆశీస్సు మిశ్రాను కఠినంగా శిక్షించి మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలని రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గద్వాల పాత బస్టాండ్ వైఎస్ ఆర్సీపీ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 13నెలల పోరాటాల ఫలితంగా దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుం టామని, అలాగే దేశవ్యాప్తంగా రైతులకు గిట్టుబాటు ధర మద్దతు చట్టం తెస్తామని, రుణ విమోచన చట్టం, రైతులకు పెన్షన్, దేశవ్యాప్తంగా రుణ మాఫీ చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. రైతు లపై వేలాది అక్రమంగా పెట్టిన కేసులను రద్దు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మంత్రిని భర్త రఫ్ చేసి రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేకుంటే దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడ్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ టీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి వీవీ నరసింహ, రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్ యాదవ్ , తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుదాసు, కార్యదర్శి రేపల్లె దేవదాసు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు, తిరుపతయ్య, బొజ్జన్న, చంద్రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గట్టు : కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి , జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో దాదాపు 60 మంది చేరారు. అలాగే గట్టు మండలంలోని బల్గేర గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు 30 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు 60మంది చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గట్టు సత్యనా రాయణ, గట్టు కృష్ణమూర్తి,నందిన్నె ఎంపిటీసి గీతా, ఆంజనేయులు, రామన్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, యర్సన్ దొడ్డి గోవింద్, గిడ్డప్ప,హన్మంతు, గోకారప్ప, బల్గేర బజారన్న, అయ్యప్ప రెడ్డి, శివప్ప,ఆదన్న, ముక్కెరన్న, ఈరన్న, సురేష్, తిమ్మప్ప, మునిస్వామి, సల్పప్ప, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఉండవల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే అబ్రహంకు ఆశా వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం అల్లంపూర్ నియోజకవర్గంలోని ఆశా వర్కర్లందరూ అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఐటీయూ నాయకులు నరసింహ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత , బీమా సౌకర్యం తదితర వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆశావర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడ్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్, మానవపాడు, ఉండవెల్లి, ఇటిక్యాల, అయిజ , రాజోళి, వడ్డేపల్లి మండలాల ఆశా వర్కర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

పద్దెనిమిది వందల మందికి 'ఉపాధి'

- నడిగడ్డలో సరికొత్త అధ్యాయం
- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నడిగడ్డలో మరో కొత్త అధ్యాయం ప్రారంభమవుతున్నదని, రూ.200 కోట్లతో ఆయిల్ ఫెడ్ సారథ్యంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 1800 మందికి ఉపాధి లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రూ.200 కోట్లతో నిర్మించబోయే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి మంగళవారం ఇటిక్యాల మండలం బీచుపల్లి నందు పామాయిల్ కర్మాగార నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ వారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మట్లాడుతూ నడిగడ్డకు ఇది శుభదినం, స్థానికులకే ఉపాధి అవకాశాలు అందిస్తామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహి స్తున్నామన్నారు. 2003లో నష్టాల పేరుతో బీచుపల్లి ఆయిల్ ఫ్యాక్టరీని మూతవేశారని, నేను వ్యవసాయ మంత్రి అయ్యాక ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆయిల్ ఫెడ్ ద్వారా ఫ్యాక్టరీ పునరుద్దరణకు ఒప్పించామని పేర్కొన్నారు. కేంద్ర సంస్థ ఎన్ డీడీబీ వద్ద ఉన్న రూ.36 కోట్ల అప్పును రూ.8.40 కోట్లకు వన్ టైమ్ సెటిల్ మెంట్ చేసి ఆయిల్ ఫెడ్ ద్వారా చెల్లించామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ స్థాపించాలని ఆయిల్ ఫెడ్ సంస్థను ఒప్పించి ఇక్కడ మూడేళ్ల క్రితం మొదటి మొక్క నాటానని, ఇప్పుడు ఆ ఆయిల్ ఫామ్ మొక్కల నుంచి కొత్తగా గెలలు వస్తున్నాయని అన్నారు. గంటకు 30 టన్నుల సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరుగు తున్నదని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహి ంచేందుకు ఎకరాకు రూ.51 వేలు ప్రోత్సాహం అందిస్తు న్నదని తెలిపారు. నాలుగేళ్ల వరకు ఆయిల్ ఫామ్ క్షేత్రంలో అంతరపంటలు సాగు చేసుకోవచ్చన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చూసుకోవాలని,ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులతో సంబంధిత కంపెనీలు ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు చేసేలా ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నదని అన్నారు. దేశంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు సబ్సిడీ ఇవ్వాలని కేంద్రాన్ని పలుమార్లు కోరడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చేవరకు రాష్ట్రంలో కేవలం 40 వేల ఎకరాల్లో మాత్రమే ఆయిల్ ఫామ్ సాగవుతున్నది తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాల మూలంగా లక్ష 18 వేల ఎకరాల్లో కొత్తగా ఆయిల్ ఫామ్ సాగవుతున్నదని అన్నారు. మరో ఐదు, పదేళ్ల తర్వాత ప్రపంచంలో ఆహార రంగానిదే అగ్రస్థానం, రైతులకే మొదటి ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. తెలంగాణ వ్యవసాయ పురోభివృద్ధిపై ఈ నెలాఖరులో అమెరికాలోని అయోవా రాష్ట్రంలో జరిగే అంతర్జాతీయ వ్యవసాయ సదస్సులో వివరించనున్నామన్నారు. 40 కోట్ల ఎకరాలు సాగయ్యే బంగారు గర్భభూమి భారతదేశం అని, భవిష్యత్ లో భారతదేశం ప్రపంచంలోనే ఆహారరంగంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ డబ్బులతో ఆయుధాలు కొనగలరేమో గానీ , ఆహారాన్ని కొనలేమని తేల్చిచెప్పారు. అనేక మంది రైతులను ప్రోత్సహించి 700 పై చిలుకు ఎకరాలలో ప్లాంటేషన్ జరుగుతుందని అన్నారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులకు మంచిరోజు వచ్చిందని,2003లో విజయ వర్ధిని పేరుతో ఉన్న బీచుపల్లి ఆయిల్ ఫ్యాక్టరీ మూతపడి ,ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో దీనిని పునరుద్ధరించిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డి గారిదేనని ,సాంప్రదాయ పంటల నుండి రైతులను మళ్లించేందుకే ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తూ తున్న మన్నారు. ఆయిల్ పామ్ రైతులకు మనోధైర్యాన్ని ఇచ్చేందుకే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు చేస్తున్నామని, 76 స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ వంటనూనెలు విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉన్నాదని, ఈ పంటలో ఎలాంటి చీడపీడలు లేవని, కోతుల బెడద లేదని, అందుకే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులను ప్రోత్సహి స్తున్నామ న్నారు. ఆయిల్ పామ్ గెలల సేకరణ, నెలకు రెండు సార్లు ధరల నిర్ణయం ఒక్క ఈ పంటకే సాధ్యం మవుతుందని అన్నారు. సమావేశం లో అదనపు కలెక్టర్ (ఏ సీ ఎల్ బీ) అపూర్వ్ చౌహాన్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే వీఎం అబ్రహం, కార్పోరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్, ఉద్యానశాఖ జేడీ సరోజిని , జెడ్పీటీసీలు, ఎం పీటీసీ లు, మార్కెటింగ్ చైర్మెన్, మున్సిపల్ చైర్మన్, మేనేజర్ సత్యనారాయణ, ప్రజాప్రతినిదులు, ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసా య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం ఎమ్మెల్యే సతీమణి, సర్పంచ్ బండ్ల జ్యోతి సమక్షంలో చేపట్టిన సీమంతం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజ రై ఎమ్మెల్యే దంపతులచే దాదాపు 500 మందికి సీమంతం చేసి పుట్టింటి కాను కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాలతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. న్యూట్రిషన్ కిట్లు, డెలివరీ సమయంలో ప్రభుత్వ అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేసుకున్న మహిళలకు మగ పిల్లగాడు పుడితే 12 వేలు, ఆడపిల్లకు 13 వేలు అందించడంతో పాటు కేసీఆర్ కిట్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. పేద గర్భిణులకు పుట్టినింటి తరపున ఒక అన్నగా ఒక తమ్ముడుగా నియోజకవర్గంలోని గర్భిణులకు సీమంతం చేయాలని నాకు ఈ అవకాశం కల్పిం చిన ఆ దేవునికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్‌ని, తనను మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత రమేష్ నాయుడు, మహిళా నాయకురాలు రాధా, రాధామ్మ, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ , అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : ఐఎఫ్‌టీయూ



జోగులాంబ గద్వాల : ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో సోమవారం గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జిల్లా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో 34 రోజులుగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు నివారాధిక సమ్మె చేశారు డిమాండ్ల పరిష్కరించాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని జేఏసీ నాయకత్వం కోరగా సమ్మె విరమించి వస్తే డిమాండ్లు పరిష్కరించేందుకు సానుకూలంగా ఉన్నామని తెలిపారు . గ్రామపంచాయతీ వర్కర్లు మంత్రి హామీతో సమ్మెను రద్దు చేస్తే ఇప్పటి దాకా కూడా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్ల గురించి ఆలోచించడం లేదని, గ్రామ పంచాయతీ వర్కర్లకు సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అలాగే పీఆర్సీ అమలు చేసి 30శాతం జీతాలు పెంచాలని , అక్టోబర్ 5వ తారీఖున జరగబోయే చలో ఇంద్ర పార్క్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీవర్కర్స్ , బీచ్పల్లి రాఘవేంద్ర భీమన్న హనుమంతు ప్రభుదాసు చంద్రములు దేవరాజు ఆంజనేయులు శివన్న దేవన్న శంకర్ వీరన్న గోవిందు మద్దిలేటి శ్రీరాములు రాజు శ్రీనివాసులు విరేషు పరశు రాముడు కృష్ణ శాంతన్న పాపన్న ఫకీరన్న మదిలేటి నల్ల స్వామి మధు తిమ్మప్ప పాల్గొన్నారు

అనాథలకు ప్రభుత్వ అండదండలు : మంత్రి

వనపర్తి : దురదృష్టవశాత్తు తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటూ బాలసదనం ద్వారా ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో కొత్తగా నిర్మించిన బాలసదనం భవనాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లిదండ్రులు కోల్పోయిన లేదా ఇద్దరిలో ఒకరు కోల్పోయిన అనాథలను బాలసదనంలో ఉంచి కే.జీ.బీ.వీ, గురుకుల పాఠశాలలో చదివించి వారి జీవితం నిలబెట్టే విధంగా అండగా ఉంటుందన్నారు. 60 మంది పిల్లలకు ఆవాసం చేకుర్చగల సామర్థ్యం కలిగిన నూతన బాలసదనం భవనానికి రూ. 90 లక్షలతో అన్ని సౌకర్యాలతో నిర్మించడం జరిగిందన్నారు. పాత బాలసదనం భవనం నుంచి త్వరగా మార్చాలని, అదేవిధంగా బాల సధనం లోపల, చుట్టూ పక్కల ఎల్లప్పుడూ పారిశుధ్యం పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. తక్కువ సమంలోనే మంచి నాణ్యతతో కూడిన భవనం నిర్మించినందుకు ఇంజినీరింగ్ అధికారులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అలివెలమ్మ సీడీపీఓ కృష్ణ చైతన్య డీసీపీఓఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రేపే తుది ఓటర్ జాబితా

- రోల్ అబ్జర్వర్ భారతి లక్పతినాయక్



వనపర్తి : రేపు ప్రచురించే ఓటరు తుది జాబితాలో ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రోల్ పరిశీలకురాలు భారతి లకపతి నాయక్ సూచించారు. మంగళవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల జిల్లాల అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్. ఓ లు, ఎ. ఈ.ఆర్. ఓ లు, బీ. ఎల్. ఓ సూపర్వైజర్ లతో తుది ఓటరు జాబితా ప్రచురణ పై సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా జిల్లాల వారీగా మరొక్కసారి పరిశీలించి దిశానిర్దేశం చేశారు. కొత్త పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఏర్పడ్డాయి, అందులో ఎంత మంది ఓటర్లు ఉన్నారు అనే వివరాలు పరిశీలకులు స్వయంగా తనిఖీ చేశారు. కొత్త ఓటర్లు ఎంతమంది ఉన్నారు ఓటరు జాబితాలో నమోదు అయినవారు ఎంతమంది, ఇంకా ఎవరైనా మిగిలిపోయారా అనే వివరాలను ఈ. ఆర్. ఓలను అడిగి తెలుసుకున్నారు. ముసాయిదా ఓటరు జాబితా సందర్భంగా వచ్చిన ఫిర్యాదులు అన్నింటినీ పరిష్కరించారా లేదా అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రముఖులు అందరి పేర్లు జా బితాలో వచ్చినయా లేవా అనేది జాగ్రత్తగా చూసుకోవాలని, అదేవిధంగా ఇంతకుముందు ఎన్నికలో తప్పుడు వివరాలు ఇచ్చి అనర్హత వేటు పడినవారి పేర్లు జాబితా నుండి తొలగించాలని చెప్పారు. కొత్త ఓటర్లు, తొలగించాల్సిన వారి పేర్లు అన్ని పూర్తి అయ్యాక ఫారం 16 ద్వారా పీ.డీ.ఎఫ్ లో మార్చుకొని, పోలింగ్ స్టేషన్ వారీగా తుది ఓటరు జాబితా ముద్రించాలని తెలియజేశారు. ఓటరు జాబితా ముద్రించిన అనంతరం అందులో దివ్యాంగులను, సీనియర్ సిటిజన్ లను గుర్తించడం చేయాలని తెలిపారు. తుది ఓటరు జాబితాను ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో అప్లోడ్ చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పెట్టించి ఓటర్లు తమ పేర్లు పరిశీలించుకునే విధంగా చూసుకోవాలన్నారు. అన్ని పొలిటికల్ పార్టీలకు ఓటరు జాబితా పంపించాల్సి ఉంటుందన్నారు. ఓటరు తుది జాబితా పై ఒకరోజు అన్ని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. కొత్తగా నమోదైన ఓటర్లకు ఎపిక్ కార్డులు ముద్రించి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తుది ఓటరు జాబితా ప్రచురించినందుకు సర్వం సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లు, మరణించిన వారు, ఇతర నియోజకవర్గాలకు మారిపోయిన వారి పేర్లు తొలగించడం, పోలింగ్ స్టేషన్ మార్పు కోరుకున్న వారి పేర్లు మార్పు చేర్పులు చేసుకొని జాబితా తుది ప్రచురణకు సిద్ధంగా ఉందని తెలిపారు. నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, వనపర్తి అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, గద్వాల అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, వనపర్తి ఆర్డీవో పద్మావతి, నాగర్ కర్నూల్ ఆర్డీవో వెంకట్రామిరెడ్డి, అచ్చంపేట ఆర్డీవో గోపి రామ్, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, గద్వాల ఆర్డీవో చంద్రకళ, అందరూ తహశీల్దార్లు, బి.ఎల్వో సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



విశ్వరూప పాదయాత్ర వాల్ పోస్టర్ల విడుదల

జోగులాంబ గద్వాల : ఈ నెల 7వ తేదీ నుంచి అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు సాగే మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంఆర్‌పీఎస్ సీనియర్‌నాయకులు సంధ్య అశోక్ మాదిగ, జిల్లా కో కన్వీనర్లు పరుశరామ్ మాదిగ, బండారి డేవిడ్ ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జీ గూట విజయ్ మాదిగ, సీనియర్ నాయకులు డీ కే సుందర్ రాజు మాదిగ, మిట్టదొడ్డి ఇమ్మనియేలు, మోషలు హాజరై మాట్లాడుతూ నవంబర్‌లో జరిగే పార్లమెంటు సమావేశాలల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న మంద కృష్ణమాదిగ అలంపూర్‌లోని జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకుని, ఆనంతరం అక్కడ నుంచి పాదయాత్ర ప్రారంభమై పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మాదిగ బిడ్డలు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్వాయి రంజిత్, ఎమ్మార్పీఎస్ కేటీదొడ్డి మండల ఇంచార్జీ గువ్వలదిన్నె జంబయ్య, మధునాయుడు, ధర్మవరం సర్పంచ్ తాయప్ప, దిద్దే కర్రెప్ప, నర్సిములు తదతరులు పాల్గొన్నారు.

గట్టు : కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలనే డిమాండ్ తో మంద కృష్ణ మాదిగ ఈ నెల 7వ తేదీన అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. 29 ఏళ్ల సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అలసత్వం చేపడుతున్న సందర్భంలో విసుగుచెంది మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ అలంపూర్ నుంచి హైదరాబాద్‌కు నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్రలో జిల్లాలోని మాదిగలందరు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోని జీఎం నర్సింహులు, గోపాల్, ఎల్లందొడ్డి రాజు, మాచర్ల హనుమంతు, శివరాజు, ఇందువాసి హనుమంతు, మన్యం, భీమేష్, కురుమన్న, బీసన్న, విజయ్ పాల్గొన్నారు.

విశ్రాంతి బెంచీలు ఏర్పాటు

గట్టు : కీ.శేషులు చాగదోన ఈడిగ సరస్వతి 7వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం భర్త, గట్టు మండలం గౌడ్ సంఘం సీనియర్ నాయకుడు మునిచంద్ర గౌడ్, కుమారుడు కార్తిక్‌గౌడ్‌లు విశ్రాంతి బెంచీలను ఏర్పాటు చేయించారు. మిట్టదొడ్డి స్టేజ్, తుమ్మలపల్లి స్టేజ్, సంకాపురం స్టేజీల దగ్గర ప్రయాణికులకు విశ్రాంతి, బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మహేష్‌గౌడ్, మల్లికార్జున్ గౌడ్ మంజుల, ప్రీతీ, విష్ణు గౌడ్, మానస, అంబిక, సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఏదుల మండల కేంద్రంపై జీవో విడుదల

వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని పేదలను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీవో విడుదల చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏదుల మండల పరిధిలోకి రేవల్లి మండలం చెన్నారం, చీర్కపల్లి, గోపాల్ పేట మండలం ఏదుల, కోడేరు మండలం సింగాయిపల్లి, తుర్కదిన్నె, మాచుపల్లి, ముత్తిరెడ్డిపల్లి, రేకులపల్లిలతో కలిపి మండలం ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. కొంతకాలంగా మండలం కావాలని కోరుతున్న ఏదుల వాసుల కల నెరవేరిందని మంత్రి తెలిపారు.

నేడు సదరం సర్టిఫికెట్ల స్లాట్ బుకింగ్‌లు

వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని అర్హులైన ఫ్రెష్ అండ్ రెన్యూవల్ సదరం సర్టిఫికెట్ల కోసం బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి మీ సేవలో స్లాట్ బుకింగ్ లో అందుబాటులోకి రానున్నాయని జిల్లా మెడికల్ బోర్డు మెంబర్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 అక్టోబర్ లో వారం వారం సదరం క్యాంపులో నిర్వహిస్తామని తెలిపారు. దివ్యాంగులు దగ్గరలోని మీసేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకొని, మీకు సూచించిన తేదీలలో జిల్లా జనరల్ ఆసుపత్రికి సంబంధిత డాక్టర్లతో వికలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. సదరం వికలత్వం నిర్ధారణ పరీక్షలకు వచ్చే దివ్యాంగులు ఆధార్ కార్డు జిరాక్స్, మీ సేవ రసీదు, పాత సదరం సర్టిఫికెట్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఎక్స్రే, మెడికల్ రిపోర్ట్స్ తీసుకొని రావాలని సూచించారు. తప్పనిసరిగా మాస్కులు ధరించి సదరం క్యాంపునకు హాజరు కావాలని సూచించారు.

కుసుమూర్తి యువకుడు అగ్నివీర్ కు ఎంపిక

నవ తెలంగాణ- కృష్ణ

కృష్ణా మండలం కుసుమూర్తి గ్రామానికి చెందిన హనుమంతరాయ భారత అగ్నిపథ్ స్కీమ్ కింద నిర్వహించే అగ్నివీర్ నియామక పరీక్షల్లో అర్హత సాధించి ఎంపికయ్యారు. ప్రభుత్వం విడుదల చేసిన అగ్నివీర్ తాజా ఎంపిక ప్రక్రియలో తమ గ్రామానికి చెందిన హనుమంతరావు ఎంపిక కావడంతో గ్రామ సర్పంచ్ రేణుక మోనిష్ మరియు గ్రామస్తులు ఆ యువకుని శాలువాతో కప్పి అభినందించారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మోనేష్ మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చాని పేద కుటుంబాల్లో జన్మించిన హనుమంతరాయ యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ప్రతాప్, శరణప్ప, గ్రామ కార్యదర్శి భాస్కర్, గ్రామస్తులు ఉన్నారు.

చేప పిల్లల పంపిణీ



నవతెలంగాణ- మాగనూర్

ఉమ్మడి మాగనూర్ కృష్ణ మండలాలకు సంబంధించిన చేప పిల్లలను మంగళవారం మత్స్యకారుల సంఘాలకు చేప పిల్లలను ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ శ్యామలమ్మ వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ అభివృద్ధి పథకం ద్వారా వందశాతం రాయితీపై 35 మరియు 40 సైజు గల చేప పిల్లలను పంపిణీ చేశారు. ఉమ్మడి మండలాల కు సంబంధించిన వివిధ గ్రామాలకు గాను మొత్తం చేప పిల్లలు ఆరు లక్షల 63000 చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ యొక్క చేప పిల్లలను కుంటలలో చెరువులలో వదులుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాగనూరు సర్పంచ్ రాజు, ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ మాణిక్యప్ప, ఫిష్ ఫిషర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, మల్లేపల్లి నాగప్ప, ఆంజనేయులు, మల్లేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ యాప్‌ను ఎమ్మెల్యే ప్రారంభం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో ఏర్పాటు చేసిన యువ ఉద్యోగ యాప్ ను ఎమ్మెల్యే ఎస్సార్ రెడ్డి ప్రారంభించారు. ఈ యాప్ లో ఉద్యోగులకు సంబంధించిన వివిధ రకాల నిరుద్యోగులకు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 15వేల నుండి 20 వేల ఉద్యోగాలు,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల ఔతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో వందల సంఖ్యలో బహుళజాతి సంస్థలు నెలకొల్పబడుతోందని తద్వారా ప్రతి సంవత్సరం వేల మందికి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి తెలిపారు.కాబట్టి నారాయణ పేట నియోజకవర్గంలో పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల లోపు వయస్సు ఉండి పదవ తరగతి, ఇంటర్,డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ, లేదా పిజి,అర్హతలు కలిగి ఉండి పోటీ పరీక్షలకు సంసిద్ధత అవ్వాలనుకునేవారికి ఎస్.ఆర్.రెడ్డి. యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. హైదరాబాద్ లేదా ఇతర పట్టణాలకు వెళ్లి లక్షల రూపాయల ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా మీ సౌలభ్యం కోసం 25 సంవత్సరాల జాతీయ స్థాయిలో సుదీర్ఘ అనుభవం అధ్యాపకులు తో తయారు చేయబడిన యాప్ అని తెలిపారు. ఈ యాప్ ఇంగ్లీష్, మరియు తెలుగు మధ్యమధ్యలో ఉచితంగా మీకు 1,500 వీడియోలో తో ఉచితంగా మీకు యాప్ లభిస్తుందని ఆయన సూచించారు. ఇట్టి సువర్ణ అవకాశం మన నారాయణ పేట నియోజకవర్గంలోని ఉన్న ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని మీరందరూ ఉద్యోగాలు సాధించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ యాప్ డౌన్లోడ్ చేసుకునేందుకు లింకు కూడా పంపడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల పట్ల నిరంతరం కృషి చేయాలని ఆయన తెలిపారు.



ఆశా కార్యకర్తలకు కనీస వేతనం18 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ యూనియన్

జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రామారెడ్డి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి .వెంకట్రామ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర నిర్వహించిన ధర్నాలో ఆయన హాజరై ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు ఆశా కార్యకర్తలు సమ్మెలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని విమర్శించారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను కాపాడుకున్న ఆశా కార్యకర్తల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా ఈ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. అనంతరం 10 మంది బృందంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయమునకు వెళ్లి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి, జిల్లా నాయకులు శశికళ ,అనురాధ, రాధిక ,విజయలక్ష్మి, జ్యోతి ఉన్నారు. మున్సిపల్ పార్కు దగ్గర 150 మంది ఆశా కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్నారు.

మంత్రి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కృష్ణ

మక్తల్ నియోజకవర్గంలో బుధవారం నిర్వహించే మంత్రి హరీష్ రావు సభను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ నాయకులు విజయప్పగౌడ, శివరాజ్ పాటిల్, శివప్ప, మోనేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి హరీష్ రావు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా క్రిష్టా మండలానికి సంబంధించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన కేజీబీవీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు, తదనంతరం బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు, కావున మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మహదేవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతిని 20 శాతం ఇవ్వాలి

నవ తెలంగాణ- ఊట్కూర్

మ ధ్యంతర బృతి ని20 శాతం ఇవ్వాలని తపస్ మండల అధ్యక్షులు రవికుమార్ కార్యదర్శి కృష్ణ అన్నారు బాలుర ఉన్నత పాఠశాలలో 5శాతం ఐ.ఆర్‌కి వ్యతిరేకంగా తపస్ ఊట్కూర్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్ లోని బాలుర ఉన్నత పాఠశాలలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన మూడు డి.ఏ.లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలన్నారు ఉద్యోగులకు అండగా ఉంటామని, ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎలాంటి విధానాలు పాటించటం లేదని పేర్కొన్నారు. 5శాతం మధ్యంతర భృతి ప్రకటించడం శోచనీయమని,కనీసం 20శాతం మధ్యంతరభృతిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో. పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సంఘం నాయకులు రాములు, వెంకట్రాములు , ఫజలూరి అహ్మద్, అంబర్నాథ్ ,రమాదేవి,జయశ్రీ, సునీత,గీత ,గోపాల్ , బస్వేష్,రాజేష్, అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరికలు



నవ తెలంగాణ -ఊట్కూర్

ముఖ్యమంత్రి అద్భుతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును ఆకర్షితులై నా నెంబర్ ఇతర పార్టీకి చెందిన కార్యకర్తలు బి ఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని ఇతర పార్టీలకు చెందిన దాదాపు 30 మంది కార్యకర్తలు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై బి ఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు అన్నారు ఈ కార్యక్రమంలో బిజ్వార్ గ్రామ బి ఆర్ఎస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమ ద్రోహులు అధికార పార్టీలో కొనసాగుతున్నారు.

- ఎమ్మెల్యే గువ్వల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు..
- జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్

నవతెలంగాణ -కల్వకుర్తి

తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమాన్ని అవహేళన చేసిన తెలంగాణ ఉద్యమ ద్రోహులు నేడు అధికార పార్టీలో కొనసాగి పదవులు అనుభవిస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని జయప్రకాష్ నగర్ తండాలో మంగళవారం సాయంత్రం మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు, నేను అధికార పార్టీకి రాజీనామా చేయడం వెనుక అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం అధికార పార్టీలో కొనసాగుతున్న కొంతమంది స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ సంక్షేమ పథకాలను పక్కదారి పట్టిస్తున్నారని ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే గువ్వల నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఎటుపోయావ్ అంటూ ప్రశ్నించారు. అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు హర్షించరని తగిన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నామని అన్నారు. ఇప్పటికి మూడు నాలుగు పార్టీలు మారిన నాయకులు సైతం మా గురించి మాట్లాడుతున్నారని వారిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో సీనియర్ నాయకులు వెంకటయ్య యాదవ్, శానవాజ్ ఖాన్, మక్బూల్, నారాయణ నాయక్, జిల్లెల్ల రాములు, రమేష్ నాయక్, ఎజాస్, సతీష్, పడకండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను నిరసిస్తూ సంవత్సరం పాటు ఢిల్లీ నడిబొడ్డిన జరిగిన రైతాంగ పోరాటం దేశ వ్యాపిత ఉద్యమంగా మారటంతో ప్రధానమంత్రి మోడీ పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టె ప్రయత్నంలో భాగంగా తెచ్చిన నల్లవ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని సంవత్సరం పాటు జరిగిన ఉద్యమం ఫలితంగా ప్రధాని మోడీ దిగివచ్చి చట్టాలను వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చారని, రైతాంగ పోరాటం సందర్భంగా జరిగిన లికింపూర్ కేర్ లో కేంద్ర మంత్రి కుమారుడు జరిపిన దాడిలో చనిపోయిన 6 గురు రైతులకు, జర్నలిస్ట్ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ పోరాట సందర్భంగా రైతుల పైన పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చి ఇదివరకు ఎత్తి వేయలేదని, ఇచ్చిన మాటను నిలబెట్టు కోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి హనుమంతు, ముస్తాపేట సర్పంచ్ లాలప్ప, ప్రకాష్,మల్లేష్ , కాశప్ప పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ- మాగనూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 5వరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మాగనూరు మండల కార్యాలయం ముందు నిరసన దీక్ష చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని జీవో నెంబర్ 8 ప్రకారం 2022 మార్చి 15 న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి పకటించినటువంటి 2000 వేతనం ఏరియర్స్ తో కలిపి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఐదు జతల కాటన్ బట్టలు ఇవ్వాలని సబ్సిడీపై గ్యాస్లు ఇవ్వాలని గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని మెనూ ప్రకారం ఉద్యోగ భద్రత రాజకీయ వేధింపులు అరికట్టాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మాగనూరు మండల అధ్యక్షురాలు ప్రమీల, లక్ష్మీదేవమ్మ, గౌసియా, సారా, శంకరమ్మ సుగుణమ్మ సత్యనారాయణ కృష్ణ మండల అధ్యక్షురాలు గంగమ్మ బాబు పార్వతమ్మ సవరమ్మ, మంగమ్మ, శారదమ్మ సుజాత, రాధమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, గజలమ్మ, ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 6 రోజుల నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రం లో మధ్యాహ్న భోజన కార్మికులు బిక్షాటన చేసి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించి 17 నెలలు గడుస్తున్న ఇదివరకు పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. పెండింగ్ బిల్లు గత తొమ్మిది నెలలుగా పెండింగ్లో ఉండడం మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులతో కూరుకు పోయారని సిఐటియు జిల్లా నాయకులు జి. వెంకట్రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య రవికుమార్, యాదమ్మ, వెంకటమ్మ, బాలమణి, విజయలక్ష్మి తదితరులతోపాటు 50 మంది పాల్గొన్నారు.

ఊట్కూర్ : పెంచిన వేతనాలు 3000 రూపాయలు జీవోను , జీవో 141 జీఓ ప్రకారంగా ప్రతి కార్మికులకు నెలకు 3000 రూపాయలు వేతనాలు ఇవ్వాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉట్కూర్ లోని మండలం విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. . ఈ సందర్భంగా ఏఐటియుసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య పట్ల పదినెలుగా వేతనాలు లేక అనేక కార్మికులు రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ డిమాండ్ ల తో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఇబ్బంది హస్మతుల్లా కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ నర్మదా సునీత లక్ష్మి రాములమ్మ పార్వతమ్మ ప్రతాప్ రెడ్డి అనిత తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నో రోజుల నుండి ఆశగా ఎదురు చూస్తున్న మధ్యంతర భృతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందని యుఎస్పిసినారాయణపేట జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు రెడ్డప్ప వాపోయారు. నారాయణపేట మండలం బొమ్మను పాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డప్ప మాట్లాడుతు 5 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు. ,ఇప్పటికీ మూడు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఒకే విడతలో ఇచ్చిన 10 శాతం దాటుతుందని, ఇలాంటి అవమానకరమైన మధ్యంతర భృతిని ఇవ్వడం కంటే పెండింగ్ లో ఉన్న గత పిఆర్సి బకాయిలను చెల్లించి మూడు డీఏలను ఇస్తే ఉద్యోగ ఉపాధ్యాయ లోకం సంతోషిస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కష్టపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం రెవెన్యూ విషయంలో అత్యధిక వృద్ధిని సాధించిందని వారి జీతాలను బ్రహ్మాండంగా ప్రపంచం అబ్బురపడేలా పెంచుతామని ఆశ చూపి ఎలాంటి హేతుబద్ధతలేని కనీసం ద్రవ్యోల్బానాన్ని దృష్టిలో ఉంచుకోకుండా 5 ఐదు శాతం మధ్యంతర భృతి ఏ విధంగా సమర్థనీయమో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యోగ సంఘాలకు వివరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో కనీసం చర్చించకుండా ఏకపక్షంగా అవమానకరంగా ప్రకటించిన ఈ కనీస 5 శాతం మధ్యంతర భృతిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత తెలంగాణ మొదటి పి ఆర్ సి 36 నెలల కాలానికి సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలను నిరాకరించి తీవ్ర నష్టం చేసింది. ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయుల అసంతృప్తిని గ్రహించి ప్రభుత్వం పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని కనీసం18 శాతం మధ్యంతర భృతి తో రివైజ్డ్ జీవో ని తక్షణమే విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీగా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు రెడ్డప్ప, వాల్యానాయక్ ,ఆర్ రాములు శ్రీకాంత్, ప్రసాద్ కుమార్ ,అనిత చందన తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : తెలంగాణ ప్రభుత్వము 5 శాతం ఐఆర్ ప్రకటించినందుకు నిరసనగా మంగళవారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల జాజాపూర్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తపాస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు డిఏ లు ఇవ్వకుండా కేవలం 5 శాతం ఐఆర్ ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రమోషన్లు ఇవ్వకుండా బదిలీలు చేపట్టడం సరియైన పద్ధతి కాదని ఈ విధంగా ఉపాధ్యాయులకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బిజీ కనకప్ప కిషోర్ విశ్వనాథ్ భాను ప్రకాష్ విజయ్ కుమార్ నిర్మల మాధవి మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కురుమయ్య, శ్రీదేవి, నర్మదా, బాలకిష్ట తదితరులు పాల్గొన్నారు

5 నుంచి ఎస్‌ఏ-1 పరీక్షలు: డీఈవో

నవతెలంగాణ కందనూలు

1148 పాఠశాలలకు చెందిన 1 లక్ష 7వేల 554 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలో అక్టోబర్ 5వ తేదీ నుంచి 1వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు ఎస్ఏ1(సమ్మేటివ్ అసెస్ మెంట్) పరీక్షలు ప్రారంభం కానున్నాయని జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 1148 ప్రభుత్వ ప్రైవేటు తదితర రకాల గురుకులాల పాఠశాలల్లోని 1 లక్ష 7 వేల 554 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 5వ తేదీ నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. 1నుంచి 5వ తరగతి వరకు ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని, 6, 7 తరగతులకు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు, 9, 10 విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 8వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పరీక్షలు ఉంటాయని వివరించారు.అక్టోబర్ 11వ తేదీ వరకు జరుగుతాయని, ప్రధానోపాధ్యాయులు ఎంఆర్‌సీల నుంచి అక్టోబర్ 4వ తేదీలోగా ప్రశ్నాపత్రాలు పొందాలని సూచించారు. ఎస్ ఏ- 1పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు పని ఏర్పాటు చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను డీఈవో ఆదేశించారు.మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తమ పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేయాలని ఆదేశించారు.

టీఆర్ఎస్‌లోకి చేరికలు

కొల్లాపూర్ రూరల్ : రాష్ట్ర సిఎం.కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధిని చూసి ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. పెద్దకొత్తపల్లి మండల ఆమ్లెట్ గ్రామమైన బాచారం గ్రామంలో మంగళవారం గ్రామ ఉప సర్పంచ్ మసన్న, అంతయ్య ,బుడ్డయ్య, రమేష్, బాలచందర్, శ్రీనివాసులు, నిమ్మల చంద్రయ్య , శివ, బంకల రాముడు గార్లతో పాటు 150 మంది నాయకులు,యువకులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిసమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అభిలాష్ రావు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, ఎంపీటీసీలు బెట్టరి రేణుక నాగరాజు ,ప్రతాపరెడ్డి, పెద్దకొత్తపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సోమిశెట్టి రాజశేఖర్, జక్కుల నరసింహ, తగిలి వెంకటస్వామి, తగిలి బాలస్వామి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిని పరామర్శించిన వర్కటం

ఊట్కూర్ :మండలం చిన్నపర్ల గ్రామానికి చెందిన చాంద్ పాషా హైదరాబాదులోని ఆపోలో ఆస్పత్రిలో హార్ట్ బైపాస్ సర్జరీ జరిగింది , విషయం తెలుసుకున్న మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి బాధితుని మంగళవారం పరామర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడోద్దని అండగా ఉంటానని బాధితునికి భరోసా కల్పించారు , సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందేటట్టు చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం

నేడు నాయనోనిపల్లి మైసమ్మ దేవత దేవాలయ ప్రారంభోత్సవం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నాయన పల్లి గ్రామ శివారులో వెలసిన నాయనోని పల్లి మైసమ్మ మైసమ్మ నూతన దేవాలయాన్ని నేడు అనగా 4-10-2023 బుధవారం ఉదయం11 గంటల 45 నిమిషాలకు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు మైసమ్మ దేవత ఆలయ కార్యనిర్వహణాధికారి చిలుకూరి రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఈ నూతన ఆలయ ప్రారంభోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కార్యనిర్వాహణాధికారి చిలుకూరి రంగారావు కోరారు.

డ్రైవర్ కుటుంబ సభ్యులకు రూ. లక్ష చెక్కుందజేత

మదనాపురం : మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామానికీ చెందిన సూర్యనారాయణ ప్రముఖ పారిశ్రామిక వేత్త,కొన్నూర్ ఎంపిటిసి శరత్ రెడ్డి కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తూ గత సంవత్సరం కిందట ప్రమాదవశాత్తు మృతి చెందాడు.కుటుంబ సభ్యులను పరామర్శించిన శరత్ రెడ్డి మృతి చెందిన డ్రైవర్ సూర్య నారాయణ భార్యకు లక్ష రూపాయల చెక్కును అందజేసి ధైర్యాన్ని నెలకొల్పారు.వీరి వెంట జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, డైరెక్టర్ నాగరాజు,నాయకులు, ఉన్నారు.

వ్యవసాయంలో డ్రోన్ల ఉపయోగంపై అవగాహన తప్పనిసరి..

నవతెలంగాణ - ఊరుకొండ

మానవాళి మనుగడకు ప్రధాన ఆధారం అయిన వ్యవసాయ రంగంలో అగ్రగామిగానున్న డ్రోన్ల ఉపయోగం పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని కేవికే పాలెం విద్యార్థినిలు హర్షిత తెలిపారు. మంగళవారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో డ్రోన్ల ఉపయోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవికే పాలెం విద్యార్థినిలు మాట్లాడుతూ.. డ్రోన్‌ల వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చేసే ఖచ్చితమైన వ్యవసాయం ద్వారా వ్యవసాయ రగాన్ని హైటెక్‌గా మార్చాలని విద్యార్థినిలు అభిప్రాయం చేశారు. జనాభా పరంగా ప్రపంచంలో రెండవ అతిపెద్ద దేశం.. భారతదేశం అని, అటువంటి పరిస్థితిలో, ఇంత జనాభాకు ఆహార భద్రత కల్పించడం సవాలుగా మారిందని గుర్తు చేశారు. అటువంటి పరిస్థితిలోడ్రోన్ల వినియోగం వల్ల రైతులపై మందుల యొక్క ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని, సమయం ఆదా అవుతుందని, ఖర్చు కూడా తగ్గుతుందని ఇవే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. డ్రోన్‌లను వ్యవసాయంలో పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేయడానికి అలాగే పంటలు విత్తడానికి ఉపయోగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కేవీకే రావెప్ విద్యార్థినీలు హర్షిత, ఆశ్రిత, హారిక, జ్యోతిక, మైత్రేయి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పేదరికం నుంచి ఎదిగిన కళాకారుడు 'బైండ్ల లక్ష్మణ్'



బిజినేపల్లి : దప్పు లక్ష్మణ్ తల్లి మంగమ్మ తండ్రి బాలమషయ్య గ్రామం గుడ్ల నర్వ మండలం బిజినాపల్లి జిల్లా నాగర్ కర్నూల్ ఎస్సీ బైండ్ల అనగా గ్రామ దేవతల పూజారుల మైసమ్మ ఎల్లమ్మ పోచమ్మ బొడ్రాయి బోనాలు దేవతల చరిత్రను కతగానం చేస్తూ జీవించేవారిని మేము ముగ్గురం అన్నదమ్ములం తమ్ముళ్లు నాగరాజు రమేష్. విద్యాభ్యాసం . 1 నుండి 6 తరగతి వరకు యుపి ఎస్ గుడ్ల నర్వలో తర్వాత ఓపెన్ టెన్త్ ఆ తర్వాత ఓపెన్ డిగ్రీ బి.ఏ వరకు చదువుకున్నాను. పాటలు-చిన్నతనం నుండి మా తండ్రి బాల మషయ్య వెంబడి వెళ్లి గ్రామదేవతల కథాగానం చేసేవాణ్ణి మా తండ్రి తోడుగా పాడుతూ ఆ విధంగా పాట నా జీవితంలో భాగమైంది ఆ తర్వాత గ్రామాలలో కోలాటపాటలు బతుకమ్మ పాటలు వింటూ జానపదాలు కూడా నేర్చుకో వడం జరిగింది 2000 సంవత్సరంలో మే 23 వ తేదీన మా తండ్రి బాలమషయ్య మరణించడం జరిగింది. ఆ తర్వాత కుటుంబ భారం అంతా నాపై పడడం చదువు ఆపివేసి వలస వెళ్లి మేస్త్రీల దగ్గర మాలు పని చేయడం జరిగింది హైదరాబాదు వెళ్లడం అక్కడ సిమెంట్ పనిచేయడం అప్పుడు మా పెద్ద మామయ్య దగ్గర ఉండేవాన్ని ఆ సమయంలో ఒకరోజు టీవీ చూస్తుండగా టీవీలో రేలా రేలా ప్రోగ్రాం లో మా పక్క గ్రామమైన పాలెం శివనాగులు టీవీలు కనిపించడం చూసి ఎలాగైనా నేను కూడా టీవీలో పాటలు పాడాలని దృఢ సంకల్పంతో జానపద పాటలు కోలాటపాటలపై మక్కువ పెంచుకొని వాటిని నేర్చుకుని అదే రేలా రేలా 3వ దరువులో పాల్గొనడం జరిగింది. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభం కావడం ఉద్యమ గీతాలవైపు నేను వెళ్లడం ఉద్యమ గీతాలు నేర్చుకొని తెలంగాణ సాంస్కృతిక ఉద్యమంలో అనేక వేదికలపై తెలంగాణ నీలు నిధులు నియామకాలు తెలంగాణ ఆవశ్యకతలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో తిరగని ఊరు లేదు ఎక్కని వేదికలేదు ఉద్యమ సమయంలో ఉండు పైలం ఉండు అనే పాట నాకు చాలా మంచి పేరు తెచ్చింది అదేవిధంగా ఇంద్రవెల్లి కొండల్లో దండు పుట్టింది అనే పాట నన్నుగన్న నా వీర తెలంగాణ అనే పాటకు నాకు మంచి పేరు తెచ్చింది.

